హైదరాబాద్ వార్త

నకిలీ గన్ లైసెన్స్ ముఠా అరెస్టు

నకిలీ గన్ లైసెన్స్ ముఠా వివరాలను వెల్లడిస్తున్న నగర సీపీ సి.వి.ఆనంద్

హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త : నకిలీ గన్ లైసెన్స్ లతో మోసాలకు పాల్పడుతున్న ముఠాను వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. గన్ లైసెన్స్‌లు ఇష్యు చేసే ఉన్నతాధి కారుల సంతకాలు, స్టాంపులతో నిరుద్యోగ యువ తను మోసం చేస్తున్నట్లు గుర్తిం చారు. నకిలీ గన్ లైసెన్స్‌లు ఇస్తూ సొమ్ము చేసుకుంటున్న ఆరుగురు ముఠా సభ్యులను పట్టుకున్నారు. ఈ ముఠా నుంచి 33 గన్స్, ఒక రివాల్వర్, 140 బుల్లెట్స్ స్వాధీనం చేసుకున్నారు. సెక్యూరిటీ ఏజెన్సీల్లో పనిచేసే వారికి ఇలాంటి గన్ లైసెన్స్‌లను అందిస్తున్నట్లు పోలీసులు గుర్తిం చారు. జమ్మూకశ్మీర్ రాజౌరి జిల్లాకు చెందిన అల్తాఫ్ హుస్సేన్ ప్రధాన నిందితుడిగా గుర్తిం చారు. వీరితో పాటు మిగితా ఐదుగురు సిటీకి చెందిన సెక్యూరిటీ ఏజెన్సీల ఓనర్లుగా గుర్తిం చారు. వీరి నుంచి 34 ఫేక్ వెపన్ లైసెన్స్ బుక్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సమావే శంలో నకిలీ గన్ లైసెన్స్ ముఠా వివరాలను నగర పోలీస్ కమిషనర్ సిపి ఆనంద్ వెల్లడించారు.

చలితో..జరభద్రం

నగరలో పడిపోయిన ఉష్ణోగ్రతలు
సాధారణం కంటే మూడు డిగ్రీలు మైనస్
పెరిగిన దుమ్ము, ధూళితో మరింత ముప్పు
ఢిల్లీ, ముంబై తర్వాత స్థానం హైదరాబాద్

హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త : పెరుగుతున్న చలి తీవ్రత..మరో వైపు గాలిలో రేగుతున్న దుమ్ము, ధూళి నగరవాసిని ఒకింత భయపెడుతున్నాయి. గడిచిన 24 గంటల్లో రాత్రిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు డిగ్రీలు పడిపోయాయి. అంటే గురువారం తెల్లవారు జామున నగరంలో 15.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవడంతో వాతావరణ శాఖ సైతం అలర్ట్ జారీ చేసింది. ఇదే సమయంలో గాలిలో ధూళి రేణువులు పిఎం 2.5, దు మ్ము పిఎం 10 శాతం కూడా సాధారణ స్థితిని మిం చిపోయింది. హైదరాబాద్‌లో పరిస్థితిని అంచనావేస్తున్న సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నగరంలో వాయు నాణ్యత ఓ మోస్తరుగా ఉందని, ఈ గాలి సుదీర్ఘకాలం నేరుగా పీలిస్తే ఊపిరితిత్తులతో పాటు గుం డె పనితీరుపై ప్రభావం చూపుతుందని పేర్కొంది. సిపిసిబి పేర్కొన్న ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్‌లో హైదరాబాద్ 141 పాయింట్లతో వాయు నాణ్యత ఓ మోస్తరుగానే ఉందని తెలిపింది. నగర సగటును మించి సనత్‌నగర్, అమీర్‌పేట, ఎర్రగడ్డ ప్రాంతాలల్లో అయితే క్వాలిటీ ఇండెక్స్ 221 పాయింట్లకు చేరడం విశేషం. కాగా గతనెల నగరంలో కురిసిన వర్షాలు భారీగా రోడ్డు దెబ్బతినటంతో దు మ్ము పిఎం 10, దుమ్ము రోడ్లపైతిరిగే వాహనాల సంఖ్య పెరిగిపోవటంతో పిఎం 2.5 ఉధృతి పెరిగిపోయిందని పిసిబి అధికారులు పేర్కొన్నారు.సోమవారం నాటి ఇండెక్స్‌లో ఢిల్లీ, ముంబైల పరిస్థితి దారుణంగా మారింది. ఐదు మెట్రో నగరాల్లో హైదరాబాద్ మూడవ స్థానంలో ఉండగా, బెంగళూరు, చెన్నై నగరాల్లో వాయు నాణ్యత బేషుగ్గా నమోదైంది.

అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ శంకర్

వ్యాధులు పొంచి ఉన్నాయి. వాతావరణ మార్పులతో నగర వాసులు అప్ర మత్తంగా ఉండాలి. మనిషి శరీరంలో వేగంగా విస్తరించేందుకు ఈ సీజన్ అనుకూలం. మాస్క్ తప్పనిసరి.చలి నుంచి రక్షణ పొందేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు ఉదయం సాయంత్రం సమయాల్లో బయటకు రావద్దు. రాత్రిపూట ప్రయాణాలు చేయొద్దు. రాత్రి 7 గంటలు దాటిన తర్వాత ఎక్కువ చలిగా ఉండే ఆహా రాలను తీసుకోకపోవడమే మంచిది. దీర్ఘకాలిక అలర్జీలు, ఆస్తమా, సైనసై టీస్‌లు ఎక్కువవుతాయి. జలుబు ఉన్న వారికి దూరంటా ఉండడం మేల ని ఫీవర్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ పేర్కొన్నారు.

చలి కొనసాగుతుంది : నగరంలో పాటు తెలంగాణ జిల్లాల్లో రాత్రి పూట ఉష్ణోగ్రతలు పడిపో తున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో అందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి. రాత్రివేళల్లో భయటకు రాకుండా ఉండటం మంచిదని బేగంపేట వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

సమావేశంలో ప్రసంగిస్తున్న జయేష్ రంజన్

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

- ప్రిన్సిపల్ సెక్రటరీ ఐటి, ఇండస్ట్రియల్ కామర్స్ జయేష్ రంజన్

అల్వాల్, నవంబరు 17, ప్రభాతవార్త : స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని ప్రిన్సిపల్ సెక్రటరీ ఐటి, ఇండస్ట్రియల్ కామర్స్ జయేష్ రంజన్ పిలుపునిచ్చారు. మంగళవారం అల్వాల్ కౌకూర్‌లోని జడ్‌పిహెచ్ పాఠశాలలో కుల్‌ర్యూట్ గ్రూప్ మరియు నిర్మాణ్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 16 కంప్యూటర్లుతో కూడిన డిజిటల్ ల్యాబ్ 3కెవి సోలార్ ప్లాంట్‌లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే లక్ష్యాలను నిర్దేశించు కోవాలన్నారు. పేద ధనిక తేడా విద్యకు ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఓ విజయ్‌కుమారి ప్రతినిధులు పీటర్ హరి సుబ్రహ్మణ్యం మయూర్ పట్నాయక్ విజయ కుమారి రామ్‌రెడ్డి రామేశ్వర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళి క్రిష్ణమూర్తి ఇతరులు పాల్గొన్నారు.

నకిలీ రబ్బరు స్టాంపులు స్వాధీనం

- ఇద్దరిపై కేసు నమోదు

కంటోన్మెంట్, నవంబర్ 17, ప్రభాతవార్త : అక్రమంగా డబ్బు సంపాదించేందుకు నకిలీ రబ్బరు స్టాంపులు, రైల్వే బోర్డు అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసిన ఇద్దరిని గోపాలపురం పోలీసులు అరెస్ట్ చేశారు. సికింద్రాబాద్ పార్సిగుట్ట సంజీ వపురంకు చెందిన బండారు కుమార్ (67'), తిరుమలగిరి రామకృష్ణాపురం గీతానగర్‌కు చెందిన జి. నాగరాజు(49) రైల్వేలో ఛీఫ్ టెలిఫోన్ ఆపరేటర్‌లు. ఇద్దరు స్టేషన్ పరిధిలో ఉన్న ట్రావెల్స్ ఏజెంట్లతో కలిసి ప్రయాణికులకు రైల్వే టికెట్‌లు కన్‌ఫార్మ్ చేసే క్రమంలో నకిలీ రబ్బరు స్టాంపులు, రైల్వేబోర్డు అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి ఎమర్జెన్సీ కోటా(ఈక్యూ) కింద కన్‌ఫర్మ్ చేయిస్తారు. ఒక్కో టికెట్‌పై రూ. 700 నుంచి రూ. 1500 వరకు కమిషన్ తీసు కుంటారు. ఈక్యూ కోటాకింద టికెట్లు అధిక సంఖ్యలో రావడంతో అనుమానం వచ్చిన రైల్వే అధికారులు సికింద్రా బాద్ ఆర్పీఎఫ్ పోలీసులకు పంపించారు. కేసు నమోదు చేసుకున్న ఆర్పీఎఫ్ పోలీసులు నిఘాపెట్టారు.

రయ్...రయ్..రయ్..

ఇండియన్ రేసింగ్ లీగ్‌కు సిద్ధమైన సాగర తీరం
రేపు మధ్యాహ్నం 3.10గంటలకు తొలిరేస్
అన్నిఏర్పాట్లు పూర్తి చేస్తున్న నిర్వాహకులు

హైదరాబాద్, నవంబర్ 17, ప్రభాతవార్త : రయరయ్‌మంటూ హోరె త్తించే శబ్దాలు ..కళ్లుమూసి తెరిచేలోపు మాయమయ్యే కార్లు ..వెం ట్రుకలు నిక్కబొడుచుకునేలా సాగే వేగ విన్యాసాలు ఫార్ములా వన్ రేసింగ్‌లో కనిపించే దృశ్యాలు. సరిగ్గా అలాంటి దృశ్యాలకు మనహైదరాబాద్ వేదికగా నిలవనుంది. హుస్సేన్‌సాగర్ తీరంలో ఇండియన్ రేసింగ్‌లీగ్ సందడి చేయనుంది. ఫార్ములావన్ స్థాయిలో కాకపోయినా అలాంటి అనుభూతులతో అభిమానులన్ని అలరిం చనుంది. ఇండియన్ రేసింగ్ లీగ్ (ఐఆర్ఎల్)లో భాగంగా హైదరా బాద్ స్ట్రీట్ సర్కూట్..మోటార్ స్పోర్ట్స్ అభిమానుల్ని ఉర్రూత లూగించేందుకు సిద్ధమైంది. ఆరుజట్లు 24మంది డ్రైవర్లు పాల్గొనే రేసింగ్ నాలుగు రౌండ్ల పాటు సాగుతుంది. ఈనెల 19,20 తేదీల్లో మొదటి రౌండ్ ..డిసెంబర్ 10,11 తేదీల్లో నాలుగో రౌండ్ రేసులకు హైదరాబాద్ వేదికగా నిలవనుంది. ఈనెల 25-27, డిసెంబర్ 2-4 వరకు వరుసగా రెండు,మూడు రౌండ్ రేసులకు చెన్నై ఆతిథ్యం ఇవ్వనుంది. ఆరుజట్లలో మొత్తం నలుగురు చొప్పున డ్రైవర్లు ఉంటారు. ప్రతి జట్టులో ఒక మహిళా డ్రైవర్ ఉంటుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో మొట్టమొదటి ఎఫ్ఐఏ ఫార్ములా ఇరేసు హైదారాబాద్‌లో జరగనున్న నేపథ్యంలో తాజాసర్కూట్ ట్రయ ల్‌రన్‌లా పనిచేయనుంది. మోటార్ స్పోర్ట్స్‌లో ఫార్ములావన్ అత్యు న్నత రేసు .చాలామంది డ్రైర్లు నేరుగా ఫార్ములావన్ రేసులో పాల్గొ నలేరు. అక్కడికి చేరుకునేందుకు ఎఫ్4తో మొదలుపెట్టి... ఎఫ్3 లో బరిలో దిగి...ఎఫ్2 స్థాయికి చేరుకుంటారు. ఆతర్వాతే ఫార్ము లావన్‌లో బరిలో దిగే అవకాశం లభిస్తుంది. అయితే ఈఫార్ములా రేసుల్లో పాల్గొనడం అందరికీ సాధ్యం కాదు. దీంతో భారత్‌లో ఉన్న ప్రతిభావంతుల కోసం ఏర్పాటు చేసిందే ఐఆర్ఎల్. అమెరికా లో ఇండికార్, జపాన్‌లో సూపర్ ఫార్ములా మాదిరిగా మనకుంటూ ఇది సొంత రేసింగ్ ఛాంపియన్‌సిప్. అరుజట్లలో స్వదేశీ, విదేశీ డ్రైవర్లు ఉంటారు. ప్రస్తుత సీజన్‌లో 24లో 12మంది అంతర్జాతీ య రేసింగ్ డ్రైవర్లలో ఆరుగురు మహిళలు ఉన్నారు.

ఎలా జరుగుతుంది : ప్రతి రౌండ్‌లో రెండు స్ప్రింట్, ఒక ఫ్యూచర్ రేసు ఉంటాయి. శనివారం జరిగే మొదటి స్ప్రింట్ రేసు ఆదివారం నాటి స్ప్రింట్‌కు పోల్ పొజిషన్ నిర్ణయిస్తుంది. స్ప్రింట్ రేసులో ఒక్కో ట్టు నుంచి రెండుకార్లు పోటీలో నిలుస్తాయి. మొత్తం 12కార్లు ట్రాక్‌పై పరుగులు తీస్తాయి. ప్రతి కారులో ఒక డ్రైవర్ ఉంటారు. 20 నిమిషాల్లో రేసు ముగుస్తుంది. ఈనిర్ణీత సమయంలో పూర్తి చేసిన ల్యాప్‌ల సంఖ్య అధారంగా ఆయన జట్లకు పాయింట్లు కేటా యిస్తారు. మరుసటిరోజు (ఆదివారం) ఫ్యూచర్ రేస్ జరు గుతుంది. ఒక్కో కారులో ఇద్దరు డ్రైవర్లు చొప్పున 12కార్లు రేసులో బరిలో ఉం టాయి. మధ్యలో డ్రైవర్ మారేందుకు అవకాశం ఉంటుంది. ఈరేసు నిడివి 40 నిమిషాలు. హైదరాబాద్, చెన్నై లలో నాలుగు రౌండ్ల అనంతరం అత్యధిక పాయింట్లు సాధించిన జట్టును విజేతగా ప్రక టిస్తారు. చెన్నైలో 3.7కిమీ ట్రాక్ ఉండగా, హైదరాబాద్‌లో 2.7 కిమీ ట్రాక్‌ను సిద్ధం చేశారు. ఎన్టీఆర్‌గార్డెన్స్ చుట్టూ అన్ని హంగు లతో ట్రాక్‌ను రూపొందిస్తున్నారు. ప్రేక్షకులు కూర్చునేందుకు వీలు గా ఏర్పాట్లు చేస్తున్నారు.

ఎన్టీఆర్ మార్గ్‌లో ట్రాఫిక్ ఆంక్షలు : ఎన్టీఆర్ మార్గ్‌లో ఇండియన్ రేస్ లీగ్ పోటీల నేపథ్యంలో ఈనెల 16రాత్రి 10గంటల నుంచి ఈనెల 20 రాత్రి 10గంటల వరకు వివిధ కూడళ్లలో హుస్సేన్ సాగ ర్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు నగర ట్రాఫిక్ జా యింట్ సిపి రంగనాథ్ తెలిపారు. ఈరేస్‌ల కారణంగా ఎన్టీఆర్ గార్డెన్, ఎన్టీఆర్ ఘాట్, నెక్లెస్‌రోడ్, లుంబినీ పార్కు 18 నుంచి 20వ తేదీ వరకు మూసివేస్తారని తెలిపారు.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

- 7 వాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు

మలక్‌పేట, నవంబర్ 17, ప్రభాతవార్త : ద్విచక్ర వాహనాలు దొంగిలించిన ఓ పాత నేరస్తుడిని అరెస్టు చేసి అతని వద్దనుండి 7 ద్విచక్ర వాహనాలను స్వా ధీనం చేసుకున్న సంఘ టన మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మలక్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఏర్పా టు చేసిన విలేకరుల స మావేశంలో మలక్‌పేట డివిజన్ ఎసిపి వెంకట రమణ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.

వాహనాలను స్వాధీనం చేసుకున్న ఎసిపి వెంకటరమణ, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్

సూర్యపేట జిలా లమునగాల మండల గణపవరం గ్రామానికి చెందిన పాశం శివారెడ్డి దిల్‌సుక్‌నగ ర్‌లోని ఓ షాపింగ్ మాల్‌లో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. చెడు అలవాట్లకు బానిసై విలా సవంతమైన జీవితాన్ని గడపడానికి ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్నాడు. నిందితుడు సుమారు 10 రోజుల్లో 7 బైకులను దొంగిలించాడు. మూసారాంబాగ్ చౌరస్తావద్ద బుధవారం రాత్రి పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా తిరుగుతున్న పాశం శివారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. ద్విచక్ర వాహనాలు దొంగతనం చేస్తున్నామని నిందితుడు చెప్ప డంతో అతని వద్దనుండి 7 ద్విచక్ర వాహనాలను చైతన్యపురి మెట్రో స్టేషన్ పార్కింగ్, ఎంజిబిఎస్ బస్టాండ్‌లో పార్కింగ్‌లో ఉంచి అనంతరం వాటిని విక్రయిస్తుండేవాడు. నిందితుడిపై గతంలో మల క్‌పేట పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు, చైతన్యపురి పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు ఉందని తెలిపారు. కాగా ప్రస్తుం మలక్‌పేట, సరూర్‌నగర్, కోదాడ, ఎల్‌బినగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగిలించిన సుమారు ఏడు ద్విచక్ర వాహనాలను మలక్‌పేట పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎసిపి వెంకటరమణ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిఐ భాస్కర్‌రెడ్డి, ఎస్ఐ సాయితేజరెడ్డిలు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సంధ్య కన్‌స్ట్రక్షన్స్ ఎండీ అక్రమ నిర్మాణం పాక్షికంగా కూల్చివేత

గచ్చిబౌలి, నవంబరు 17, ప్రభాతవార్త : సంధ్య కన్‌స్ట్రక్షన్స్ ఎండీ శ్రీధర్‌రావు నింధనలకు విరుద్ధంగా చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని జీహె చ్ఎంసీ అధికారులు గురువారం పాక్షికంగా కూల్చివేశారు. సదరు భవనంలో కార్యాలయ స్థలాన్ని కొ నుగోలు చేసిన పలువురు కోర్టును ఆశ్రయించడంతో కోర్టు ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. దీనికి సం బంధించిన వివరాలు ఇలా ఉన్నా యి... సంధ్య కన్‌స్ట్రక్షన్స్ ఎండీ శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో రాయదు ర్గంలో ఎస్‌బిఆర్ సిరి కాంప్లెక్స్ పేరిట కమర్షియల్ భవన నిర్మాణం చేపట్టారు. ఈ భవనం ప్లాన్‌లో ఎస్కలేటర్ చూపించిన నిర్మాణ దారులు నిర్మాణంలో మాత్రం ఎస్కలేటర్ లేకుండా నిర్మాణం చేపట్టడంతో పాటు సెట్‌బ్యాక్‌ను సైతం వదలకుండా నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారు. దీంతో ఇందులో కార్యాలయ స్థలాన్ని కొనుగోలు చేసి న పలువురు జీహెచ్ంఎసీ అధికారులకు పిర్యాదు చేయగా, ఓ ఫ్లోర్‌ను పాక్షికంగా కూల్చివేసి చేతులు దులుపుకున్నారు. దీంతో కొనుగోలుదారులు ఎన్నిసార్లు పిర్యాదు చేసినా జీహెచ్ఎంసీ అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో వారు కోర్టును ఆశ్రయించారు. ఈమేరకు కోర్టు ఉత్తర్వుల మేరకు గురువారం రెండవ అంతస్థు ఫ్లోర్ నిర్మాణాన్ని పాక్షికంగా కూల్చివేశారు. భవ నం ప్లాన్‌లో ఎస్కిలేటర్ చూపించిన ప్రాంతంలో స్లా బ్‌ను కంప్రెషర్లతో కూల్చివేతలు చేపట్టారు. జీహెచ్ఎంసీ శేరిలిం గంపల్లి జోన్ టౌన్‌ప్లానింగ్ విభాగం ఆధ్వర్యంలో కూల్చి వేతలు చేపట్టారు.

నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాన్ని కూల్చివేస్తున్న దృశ్యం

పెట్రోల్ బంకుల్లో ట్యాంపరింగ్

చిప్‌లతో వినియోగదారులను మోసగిస్తున్న నిర్వాహకులు
లీటర్ పెట్రోల్‌కు 30 నుంచి 50మిల్లీ లీటర్లు తక్కువ
అప్రమత్తం లేకుంటే జేబులకు చిల్లే..

హైదరాబాద్, నవంబర్ 17, ప్రభాతవార్త : పెట్రోల్ బంకు నిర్వాహకులు సాంకేతిక మాయాజాలంతో సామాన్యుడి జేబుకు చిల్లు పెడుతున్నారు. ఎక్కడాలేని విధంగా యంత్రాలను టాంపరింగ్ చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. పెట్రోల్ వచ్చేసమయంలో ముఖ్యంగా పనిచేసే పల్సర్‌లను ట్యాపరింగ్ చేయడం వల్ల 10లీటర్లు వచ్చేది 9లీటర్లే వస్తున్నట్లు తెలుస్తుంది. అనుమానం వచ్చినవాళ్లు పట్టిస్తే ప్రైవేట్ పంచాయితీల్లో నయానో బయానో చెల్లించి మెప్పిస్తున్నారు. దీంతో సామాన్యుడి జేబులకు లక్షల్లో చిల్లులు పడుతున్నాయి. ఈమోసాలనుండి బయటపడాలంటే వాటిని ఎలా గుర్తించాలో మనం కచ్చితంగా అవగాహన కలిగి ఉండాలి. లేదంటే మన పెట్రోల్,డీజిల్, ఖర్చు భారం మన నెల బడ్జెట్ పై ప్రభావంచూపుతుంది.ఈతరహా మోసాలు నగరంలోని కొన్ని పెట్రోల్ బంకుల్లో హెచ్చుమీరుతున్నాయి. తాజాగా పెట్రోల్‌బంక్‌లో ఘరానా మోసానికి పాల్పడిన ఘటన నగరంలో తీవ్ర కలకలం రేపింది. శివరాంపల్లి ఇండియన్ ఆయిల్ కంపెనీకి చెందిన జీవైఎస్‌రెడ్డి పెట్రోల్‌బంక్‌లో గురువారం ఎస్ఓటి తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా లీటర్ పెట్రోల్‌పై రూ.10చొప్పున యాజమాన్యం మోసం చేస్తున్నట్లు గుర్తించారు. ఈసందర్భంగా చిప్‌లు అమర్చిన నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్‌వోటి సమాచారంతో తూనికలు కొలతలు, పౌరసరఫరాల శాఖ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహిస్తున్నారు. నిందితుడు ఇచ్చిన సమాచారంతో పెట్రోలబం కులను అధికారులు సీజ్ చేశారు. యాజమాన్యాంపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

పల్సర్లదే కీలక పాత్ర : ఆధునిక సాంకేతిక పరిజ్ఞా నాన్ని సైతం నగరంలో కొంత మంది డీలర్లు తమ జేబులు నింపుకోవడానికి వినియోగిస్తు న్నారు. ఈమోసాలు ఎలా జరుగుతున్నాయో తెలుసుకోవడం ఉత్తమం. పెట్రోల్ పోసే యంత్రంలో పల్సర్ల ఉంటాయి. ఇవి పెట్రోల్ పోసే వర్కర్లు నిర్దేశించిన విధంగా పెట్రోల్ విడుదల చేస్తాయి. పెట్రోల్ విడుదల చేయడంతో పల్సర్లదే కీలక పాత్ర. అయితే వీటిపైనే కొందరు అక్రమార్కులు దృష్టి సారించారు. ఈపల్సర్ల మార్పులు,చేర్పులు చేసి పది లీటర్ల పెట్రోల్ కొట్టిస్తే తొమ్మిది లీటర్లే బయటికి వచ్చే విధంగా ట్యాంపరింగ్ చేస్తున్నారు. బయటికి కనిపించే మీటరు రీడింగ్ మాత్రం పది లీటర్ల ఉంటుంది. నగదు సైతం అదే పది లీటర్లకు చూపిస్తుంది. ఎక్కువ మొత్తంలో కొట్టించుకునే క్రమంలో ఈ రకమైన మోసాలకు డీలర్లు తెర తీస్తు న్నారు.. ప్రధానంగా పరిశ్రమలు, వ్యాపార సముదాయాలు ఉన్న ప్రాంతంలో ఎక్కువగా జరుగుతున్నాయి. నగరంలోని చాలా బంకులపై ఇప్పటికే ఆరోపణలు ఉన్నాయి. చాలా బంకుల్లో ఖాళీ సీసాల్లో పెట్రోల్ కొట్ట మంటే కొట్టకపోవడంతో టాంపరింగ్ చేస్తున్నట్లు ఆయా బంకులపై అనుమానాలున్నాయి. పెట్రోల్,డీజిల్ కొట్టేందుకు ఒకటే మిషన్ ఉండగ అందులో కేవలం పెట్రోల్ లేదా డీజిల్ నాజిల్స్‌ను మాత్రమే వినియోగిస్తున్నారు. దీనికి కారణం పల్సర్స్‌లో టాంపరింగు చేయడం వీలు కాదని వినియోగదారులు గుర్తించే అవకాశముం టుందని ప్రత్యేకంగా డీజీల్ లేదా పెట్రోల్ నాజిల్‌లో ఉపయోగించే చోటే పల్సర్లను మారుస్తున్నట్లు సమాచారం. ఈ మోసాలను గుర్తించి ఆందోళన చేసిన సమయాల్లో ప్రైవేట్ పంచాయితీలు పెట్టి పరిహారం చెల్లించడంతో వివాదాలు కనుమరుగవుతున్నాయి.

అనుమానం వస్తే అక్కడే చెక్ చేసుకోవచ్చు : మీరు పెట్రోల్ డీజిల్ కొట్టించేటప్పుడు తక్కువ వచ్చినట్లు అనుమానం వస్తే వెంటనే అదే పెట్రోల్ బంకులో చెక్ చేసుకోవచ్చు. అందుకోసం బంకుల్లో 5లీటర్ల క్యాన్లు అందుబాటులో ఉంటాయి. వాటిలో పోసి చూసుకొని ఎంత వస్తుందో చూడాలి. తక్కువగా వస్తే సదరు పెట్రోల్ బంకు పరిధిలోని తూనికలు కొలతల అధికారుల కు ఫిర్యాదు చేయవచ్చు. అంతే కాకుండా వ్యూయల్ నాణ్యంగా లేకపోయినా, నాసీరకంగా ఉన్నా అదే పెట్రోల్ బంకులో ఫిల్టర్ పేపర్ టెస్ట్ ఉంటుంది. దాన్ని కూడా మీరు అడిగి చేయిం చుకోవచ్చు. ప్రతి పెట్రోల్ బంకుల్లోనూ ఈరెండు టెస్ట్‌లను ఉచితంగా చేస్తారు. ట్యాంపరింగ్‌తో వినియోగదరులను నిలువునా దోచుకుంటున్న వ్యాపారులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

తాళం వేసిన ఇండ్లే టార్గెట్

- చోరీలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు
- 51 తులాల బంగారం స్వాధీనం

వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ జోయల్ డేవిస్

మెహిదీపట్నం, నవంబర్ 17, ప్రభాతవార్త : తాళం వేసిన ఇం డ్లనే టార్గెట్‌గా చేసుకొని చోరీలను పాల్పడుతున్న ముగ్గురి నిందితులను లంగర్‌హౌస్ పోలీసులు అరెస్టు చేశారు.వెస్ట్ జోన్ డీసీపీ జోయల్ డేవిస్, ఆసీఫ్‌నగర్ ఏసీపీ శివమారుతీ సమక్షంలో డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను వెల్ల డించారు. చార్మినార్ ప్రాంతానికి చెందిన రాహుల్ కుమార్ శర్మ అలియాస్ భరత్ కుమార్ శర్మ, నాగోల్ నివాసి కట్టెల అనూప్ కుమార్ అలియాస్ టింకు, నిజామాబాద్ నవీపేటకు చెందిన సుంకం రాజులు ముగ్గురు స్నేహితులు. భరత్‌కుమార్ శర్మపై గతంలో 88 కేసులు నమోదుగా ఉన్నాయి, అనూప్ కుమార్‌పై గతంలో 9 కేసుల్లో నిందితుగా ఉన్నాడు, సుంకం రాజు పలు దోపిడీ కేసుల్లోనూ నిందితుగా ఉన్నాడు. వీరు ముగ్గురు గతంలో జైలుకు వెల్లివచ్చారు. వీరు ముగ్గురు తాళం వేసిన ఇండ్లనే టార్గెట్‌గా చేసుకోని పలు చోరీలకు పాల్పడుతున్నారు. ఇదే క్రమంలో ముగ్గురు కలిసి ఈనెల 6న లంగర్‌హౌస్‌లోని కాకతీయనగర్ కాలనీలోని అనీల్ అగర్వాల్ కుంట సభ్యు లు ఇంట్లో లేని సమయంలో ఇంటి తాళా లు పగుటలగొట్టి 45 తులాల బంగారం, కిలో వెండిని చోరి చేశారు. బయటకు వెల్లివచ్చిన అగర్వాల్ కుటుంబ సభ్యులు ఇంట్లో చోరి జరిగిన విషయాన్ని గమనించి లంగర్‌హౌస్ పోలీసులు సమాచారం అందించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టి నిందితులను పట్టుకున్నామని, వారి నుంచి 51 తులాల బంగారం, కిలో వెండి స్వాదీనం చేసుకున్నామని తెలిపారు. సమావేశంలో లంగర్‌హౌస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, అదనపు ఇన్‌స్పెక్టర్ రహ్మన్‌లు ఉన్నారు.

టీఎన్జీఓ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు హుస్సేనికి ఘన సన్మానం

సబ్ రిజిస్ట్రార్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

అల్వాల్, నవంబరు 17, ప్రభాతవార్త : టిఎన్జీఓ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఐదవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన వల్లభ్‌నగర్ సబ్‌రిజిస్ట్రార్ డాక్టర్ సయ్యద్ మాజీదుల్లా హుస్సేని సిబ్బంది ఘనంగా సన్మానించడం జరిగింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద జరిగిన సన్మాన కార్యక్రమానికి సిబ్బంది బందువులు స్నేహితులు తరలివచ్చారు. సేవా రత్న సేవా భూషణ్ అవార్డులను సైతం గతంలో ఆయన అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నవాజ్ రహీం మానస శైలజ తదితరులు పాల్గొన్నారు.

శ్యామ్‌రాజు నేతృత్వంలో బిజెపి మరింతగా బలోపేతం కావాలి

హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త : అంబర్‌పేట నియోజకవర్గం బిజెపి కన్వీనర్‌గా నియమితులైన శ్యామ్‌రాజు నేతృత్వంలో బిజెపి మరింతగా బలోపేతం కావాలి

శ్యామ్‌రాజును సత్కరిస్తున్న బిజెపి నేతలు

బాధ్యతలను స్వీకరించిన శ్యామ్‌రాజును గురువారం నల్లకుంట డివిజన్‌లో బిజెపి నాయకులు ఘనంగా సత్కరించారు. బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావు, కార్పోరేటర్ అమృత, నాయకులు కృష్ణగౌడ్, పాతకొటి మహేష్, సురేష్‌యాదవ్, నర్సింగ్‌రావు, సుధాకర్, శ్రవణ్, వనం రమేష్, బాబు, గోపాల్, సబిత, జ్యోతి, శిరీష, రమ్య, నల్లకుంట డివిజన్ నాయకులు పతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ శ్యామ్‌రాజు కన్వీనర్‌గా నిమించడం సంతోషకరంగా ఉందని, ఆయన ఆధ్వర్యంలో బిజెపి మరింతగా పటిష్టమవుతుందన్న అశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఆర్టీసీ ఉద్యోగులు తప్పని సరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలి

కంటోన్మెంట్, నవంబర్ 17, ప్రభాతవార్త : ఆరోగ్య పరిరక్షణకు ఆర్టీసి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు వైద్య పరీక్షలు చేసుకోవాలని ఆర్టీసి సికింద్రాబాద్ రీజినల్ డిప్యూటీ మేనేజర్ మేంటనేన్స్ జానీ రెడ్డి తెలిపారు. గురువారం కంటోన్మెంట్ డిపో సిబ్బందికి ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జానీరెడ్డి మాట్లాడుతూ ఆర్టీసిలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి జనరల్ హెల్త్ ప్రొఫైలింగ్ చేసుకునేందుకు ఏర్పాటు చేసిన శిబిరంలో తప్పని సరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ వైద్య శిబిరం ఈ నెల 25 వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) వై.సుఖేందర్ రెడ్డి, ఎం.ఎఫ్.బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జానీ రెడ్డి తదితరులు

స్త్రీ వివక్షతకు వ్యతిరేకంగా రచనలు చేసిన రచయిత్రి తెన్నేటి హేమలత

చిక్కడపల్లి, నవంబరు 17, ప్రభాతవార్త : జీవితకాలమంతా సమాజంలోని స్త్రీ వివక్షతకు వ్యతిరేకంగా తన రచనలతో ప్రజలను జాగృతం చేసిన గొప్ప సాహితీవేత్త తెన్నేటి హేమలత అని ప్రఖ్యాత హాస్యవధాని శంకరనారాయణ అన్నారు. గురువారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో ఎందరో మహానుభావులు మధురస్మృతులు కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సాహితీవేత్త తెన్నేటి హేమలత జయంతి సభ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శంకరనారాయణ మాట్లాడుతూ మార్మ్రోగిన పట్ల అవగాహన గల హేమలత అసాధారణ రచయిత్రి అని, చలం, శ్రీశ్రీ వల్లనే ఆమె సాహిత్యంలో తన ముద్రను సుస్థిరం చేసుకున్నారని అన్నారు. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బూర్గుల మధుసూదన్ మాట్లాడుతూ హేమలత రచించిన మోహన్ వంశీ నవల ఆ రోజుల్లో సంచలనం అని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి డాక్టర్ చిల్లర భవానీదేవి, అభినందన సంస్థ అధినేత్రి ఇ. భవానీ, గాయకురాలు గంటి విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న హాస్యవధాని శంకరనారాయణ

మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త : ప్రమాదకర మాదక ద్రవ్యాల వినియోగం పట్ల విద్యార్థుల్లో అవగాహన తీసుకురావాలని హైదరాబాద్ సీనియర్ సివిల్ జడ్జి మురళీమోహన్ అన్నారు. గురువారం బర్కత్‌పురలోని అవంతి కాలేజీలో అంటీడ్రగ్స్, మాదక ద్రవ్యాల నివారణ, వాటి దుష్ప్రభావాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ముఖ్యంగా వీటిని వినియోగిస్తే వారి జీవితాలు దుర్భరంగా మారేప్రమాదం ఉందన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ తమ ఉజ్వల భవిష్యత్తును చక్కదిద్దుకోవాలని సూచించారు. సీనియర్ ప్లీడర్ శివప్రసాద్, కాచిగూడ ఎస్ఐ సంతోష్‌కుమార్‌లు మాట్లాడుతూ ప్రమాదకర మాదక ద్రవ్యాలను వినియోగించినా, ప్రోత్సహించినా నేరమన్నారు. మాదక ద్రవ్యాల వల్ల జరిగే దుష్ప్రభావాలను ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలోఅవంతి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వీరసోమయ్య, హెచ్ఆర్ డైరెక్టర్ డాక్టర్ జయప్రద, డైరెక్టర్ డాక్టర్ వెంకటరావు, సెక్రటరీ సాయిరామ్ మాట్లాడారు.

అవంతి కాలేజీలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి మురళీమోహన్

సీఎం సహాయ నిధితో పేదలకు మేలు : ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, నవంబర్ 17, ప్రభాతవార్త : సీఎం సహాయ నిధితో పేదలకు జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం గండిపేట మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన పెంటయ్యకు రూ.60.వేలు, అక్షయ్ కుమార్‌కు రూ.21,500.వేల చెక్కులను టీఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మతో కలిసి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమైక్య పాలనలో పెద్ద జబ్బులు వస్తే నిరుపేదలు దేవుడిపై భారం వేసి బాధపడుతూ ఉండే వారని, స్వరాష్ట్రం వచ్చాక సీఎం కేసీఆర్ అర్హులందరికి సీఎం రిలీఫ్ ఫండ్‌ను అందించి నిరుపేదల ప్రాణాలను కాపాడుతున్నారన్నారు. గతంలో ఉన్న నిధిని రెట్టింపు చేసి నిరుపేదలందరికి కార్పోరేట్ వైద్యం అందించాలని, సకాలంలో అత్యవసర చికిత్సలు అందించాలని సీఎం ఆదేశించారన్నారు. హరీష్‌రావ్ ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత సర్కారు దవాఖానాలలో మెరుగైన వైద్యం అందుతుందన్నారు. నిధులను పెంచి అత్యాధునిక పరికరాలు కొని అందుబాటులో ఉంచుతున్నారని, అవసరమైన అన్ని రకాల వైద్య పరీక్షలు చేసేందుకు సైతం మిషనరీలు అందించారన్నారు. బస్తీ దవాఖానాలు నిరుపేదలకు చాలా ఉపయుక్తంగా మారాయన్నారు. అనారోగ్యంతో ఒక్కరు కూడా మరణించకూడదన్న పట్టుదలతో వైద్య విభాగానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని ఎమ్మల్యే ప్రకాశ్‌గౌడ్ వివరించారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి సీఎం సహాయ నిధికింద డబ్బులు మంజూరు చేయిస్తున్నామని వివరించారు. చెక్కులు అందుకున్న ప్రజలు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు, రామేశ్వరం నర్సిహ్మాలకు కృతజ్ఞతలు తెలిపారు.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

చలనచిత్రరంగంలో ఆరాధించే హీరోలలో కాంతారావు ఒకరూ

చిక్కడపల్లి, నవంబరు 17, ప్రభాతవార్త : చలనచిత్రరంగంలో అత్యంత ఆరాధించే హీరోలలో ఒకరు టిఎల్.కాంతారావు అని సంస్కృతిరత్న, ఫాస్ ఫిలిం సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ కె.ధర్మారావు అన్నారు. కళాప్రపూర్ణ డాక్టర్ టిఎల్.కాంతారావు జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో ధర్మారావు పాల్గొని ప్రసంగించారు. కాంతారావు చలనచిత్ర రంగంలో 50 సంవత్సరాలలో 400పైగా చిత్రాలను నటించారని ఎఫికల్ మూవీస్ క్యారెక్టర్స్‌తో సహా అన్ని రకాల పాత్రలో అమూల్యమైన నారద వంటి పాత్రలను ఎంతో గొప్పగా నటించి చరిత్ర సృష్టించారన్నారు. అంజలి, సవిత్రి, కృష్ణకుమారి వంటి మొదటితరం, రెండవతరం నటీమణులతో కలిసి నటించారని అన్నారు. జానపద, రాజు పాత్రలతో పాటు ఆశ్చర్యకరమైన, వేరియబుల్‌తో ఆ రోజుల్లో లక్షలాది మంది హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప నటుడు కాంతారావు అని అన్నారు. ఆ మహానటుడిగా తాను కలిసి కార్యక్రమాల్లో పాల్గొనే అదృష్టం తనకు లభించడం ఎంతో ఆనందంగా ఉందని ధర్మారావు అన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది

సైఫాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త : రాష్ట్రంలోని లక్షలాది మంది బాలల హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్ పర్సన్ జె.శ్రీనివాసరావు చెప్పారు. బాలల హక్కుల కోసం రూపొందించిన చట్టాలను పటిష్టంగా అమలు చేస్తున్నామని, బాలల సంరక్షణకు ప్రభుత్వం పెద్ద ఎత్తున పిఠ వేస్తున్నదని ఆయన వివరించారు. గురువారం బషీర్‌బాగ్‌లో మహితా స్వచ్ఛంద సంస్థ అలవెన్స్ ఫర్ చైల్డ్ రైట్స్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయి బాలల హక్కుల పార్లమెంట్‌ను నిర్వహించింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు బాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై రూపొందించిన నివేదికను అవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలలను మరింతగా బలోపేతం చేస్తామని, నాణ్యమైన విద్యతోపాటు అన్ని సౌకర్యాలు కల్పించడానికి తగు చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ అధికారి ప్రసూన్‌సేన్, బాలల హక్కుల కమిషన్ సభ్యులు అంజలిరావు, క్రీడల అధికారి డా.రవికుమార్, అలయన్స్ ఫర్ చైల్డ్ రైట్స్ తెలంగాణ, ఎపి కన్వీనర్ రమేష్‌శేఖర్‌రెడ్డి, రాష్ట్ర కో-ఆర్డినేటర్ బాలచందర్, యూనిసెఫ్ ప్రతినిధి అకాంక్ష, సదానంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో ఛార్టర్‌ఆఫ్ డిమాండ్స్‌ను విడుదల చేస్తున్న శ్రీనివాసరావు

పార్లమెంట్ సమావేశాలను అబ్బురపరిచే విధంగా ప్రదర్శించడం అభినందనీయం - సర్వే సత్య నారాయణ

కంటోన్మెంట్, నవంబర్ 17, ప్రభాతవార్త : దేశంలో చట్ట సభలను అమలు చేసే విధంగా విద్యార్థులు పార్లమెంట్ సమావేశాలను అబ్బురపర్చే విధంగా ప్రదర్శించడం అభినందనీయమని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్య నారాయణ తెలిపారు. గురువారం కంటోన్మెంట్ పికెట్‌లోని కేంద్రీయ విద్యాలయ సంఘటన్‌లో నిర్వహించిన 33వ జోనల్ యూత్ పార్లమెంట్ కాంపిటీషన్ 2022-23 పోటీలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ పోటీలలో ఏపిలోని నెల్లూరు, కేరళలోని ఒట్టెపాలెం, కర్నాటకలోని బెల్జావీ, మధ్య ప్రదేశ్‌లోని చద్వార్, మద్రాస్‌లోని ఆవడి కె.వి.ఎస్.స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. ఒక్కొక్కటీమ్‌లో 55 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వాటిలో స్పీకర్,ప్రధాన మంత్రి, వివిధ శాఖల మంత్రులు, అధికార పార్టీకి చెందిన ఎంపీలతో పాటు ప్రతిపక్ష పార్టీల ఎంపీలు పార్లమెంట్‌లో కూర్చునే విధంగా ప్రదర్శిన నిర్వహించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్య నారాయణతో పాటు న్యూ ఢిల్లీ కెవి.ఎస్.జాయింట్ కమిషనర్ చందన మండల్, కార్యదర్శి శారధ, డిప్యూటీ కమిషనర్ టి.ప్రభుదాస్, పికెట్ కె.వి.ఎస్.ప్రిన్సిపాల్ రూపేందర్ సింగ్ పాల్గొన్నారు.

జోనల్ యూత్ పార్లమెంట్ కాంపిటీషన్ పోటీలను ప్రారంభించిన సర్వే సత్యనారాయణ

దివ్యాంగుల కళాతృష్ణ ప్రదర్శనలు అపురూపం

- బిసి కమిషన్ ఛైర్మన్ డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

ప్రసంగిస్తున్న వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ఎస్.వేణుగోపాలాచారి

రవీంద్రభారతి, నవంబరు 17, ప్రభాతవార్త : దివ్యాంగుల్లో ద్విగుణీకృతమైన ప్రతిభాపాటవాలు, ధైర్యసాహసాలతోపాటు కళలపట్ల అభిరుచి, అద్భుత కళా ప్రదర్శనలు అద్భుతం, అపురూపం, అసమానమని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో దివ్యకళా ఫౌండేషన్, క్రాస్‌రోడ్స్ మీడియం సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో పి.వినోద్‌కుమార్, డి.అనుప్రసాద్ సమన్వయకర్తలుగా దివ్యాంగ యువతతో దివ్య కల్చరల్ ఈవెంట్ 2022 పేరిట శాస్త్రీయ, జానపద, ఆధునిక ప్రక్రియల్లో వైభవోపేతంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, విశిష్ట అతిథి కేంద్ర మాజీమంత్రి డా. సముద్రాల వేణుగోపాలాచారి, సంస్థ ప్రతినిధులతో కలిసి వివిధ కళాప్రదర్శనల్లో పాల్గొని అసమాన ప్రతిభను కనబరచిన కళాకారులను ఘనంగా సత్కరించి, అభినందించి మాట్లాడుతూ వైకల్యం శారీరకమైనదే తప్ప మనస్సుకు, సంకల్పం, లక్ష్యానికి కాదని, తమలోని ప్రతిభను ఏమాత్రం అడ్డుకోలేదని ఈరోజు కళాకారులు మహోన్నత ప్రదర్శనల ద్వారా మరోమారు నిరూపించుకున్నారని, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో విరివిగా జరగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని స్పష్టం చేస్తూ నిర్వాహకులకు కార్పొరేట్ సంస్థలు మద్ధతుగా నిలవాలని పిలుపునిచ్చారు.

ఇందిరానగర్ కాలనీ అభివృద్ధికి నిధులు మంజూరు

- కార్పొరేటర్ సామలహేమ

సికింద్రాబాద్, నవంవర్ 17, ప్రభాతవార్త : సీతాఫల్‌మండి డివిజన్‌లోని ఇందిరానగర్ కాలనీలో త్వరలోనే వరదనీటి కాలువ పనులు, డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభిస్తామని సీతాఫల్ మండి డివిజన్ కార్పొరేటర్ సామలహేమ తెలిపారు. గురువారం కాలనీలో పర్యటించి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడి అభివృద్ధి పనుల కోసం రూ. 80లక్షల మంజూరయ్యాయని తెలిపారు. త్వరలోనే ఇక్కడి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని చెప్పారు. సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తానని స్థానికులకు హామి ఇచ్చారు. ఈ కార్యాక్రమంలో టీఆర్ఎస్ నేతలు కరాటే రాజు తదితరులు పాల్గొన్నారు.


సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ సామలహేమ

విరాళం అందిస్తున్న అలివేలు మంగమ్మ

యాగశాల నిర్మాణం కోసం విరాళం

అల్వాల్, నవంబరు 17, ప్రభాతవార్త : దేవుని అల్వాల్‌లోని చారిత్రాత్మకమైన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం యాగశాల నిర్మాణం కోసం రామాంజనేయ చారిటబుల్ ట్రస్ట్ 1.50 వేలు విరాళాన్ని అందించడం జరిగింది. ట్రస్ట్ చైర్మన్ అలివేలు మంగమ్మ ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ సభ్యుడు రాజా సంజయ్ గోపాల్ సైంచార్ ఈఓ నరేందర్‌కు చెక్కును అందించారు. చారిత్రాత్మకమైన ఆలయాలు పరిరక్షణ పునరుద్ధరణకు ప్రతి ఒక్కరు చేతులు కలపాల్సిన అవసరం ఉందని అలివేలు మంగమ్మ తెలిపారు. సనాతన హిందూ ధర్మ పరిరక్షణలో బాగంగా ఆలయాలకు అవసరమైన వసతులు కల్పనకు ట్రస్ట్ తన వంతు సహాయ సహకారాలు అందిస్తుందని వివరించారు. ఇదిలా ఉండగా శ్రీ సీతారామ నామ సంకీర్తన సంఘం హరిదాస మండపం అభివృద్ధి కోసం రామాజనేయ ట్రస్ట్ 10వేలు అందించింది. హరిదాస మండపం ప్రధాన కార్యదర్శి పరాంకుశం మాధవ్ చెక్కును అందుకున్నారు.

బిజెపిలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు

యూసుఫ్‌గూడ, నవంబర్ 17, ప్రభాతవార్త : బిజేపిలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర మహిళా మోర్చ షెల్ సద్గున రెడ్డి అన్నారు. కూకట్‌పల్లి బిజేపి అసెంబ్లీ కన్వీనర్‌గా యూత్ నాయకులు శ్రీకర్‌రావు నియమించడ్డ సందర్భంగా సద్గునరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు కార్యకర్తలు కలుపుని పోతూ పార్టీ కార్యక్రమాలను మరింత విజయవంతం చేసేలా కృషిచేయాలని ఆకాంక్షించారు.

శ్రీకర్ రావుని కలిసిన సద్గునరెడ్డి

పనులను పర్యవేక్షిస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

ప్రజా అవసరాలకు అనుగుణంగా కమ్యూనిటీ హాల్ నిర్మించాలి

హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త : ప్రజల అవసరాలకు అనుగుణంగా వీలైనంత త్వరగా కమ్యూనిటి హాల్‌ను నిర్మించి బస్తీవాసులకు అంకితం చేయాలని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ చెప్పారు. డివిజన్‌లోని భగీఖానాలో నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటి హాల్ పనులను ఆమె పర్యవేక్షిస్తూ మాట్లాడారు. కమ్యూనిటి హాల్ నిర్మాణం పని ఎంత వరకు వచ్చింది, ఇంకా చేయాల్సిన పని ఎంత ఉంది వంటి విషయాలను ఆమె కాంట్రాక్టర్ శ్రీనివాస రావును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, శేఖర్ పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

చాంద్రాయణగుట్ట, నవంబరు 17, ప్రభాతవార్త : క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని జాగ్రత్తలు తీసుకోవాలని ఫలక్‌నుమా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వసంత కుమారి అన్నారు. గురువారం కళాశాలలో విద్యార్థులకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ వసంత కుమారి మాట్లాడుతూ బయట షాపుల్లో విక్రయిస్తున్న కల్తీ తినుబండారాలు, జంక్‌ఫుడ్ వల్లనే క్యాన్సర్ ఎక్కువగా వ్యాప్తి చెందుతుందని పేర్కొన్నారు. యువత పాస్ట్‌ఫుడ్, జంక్‌ఫుడ్‌లను తగ్గించుకొని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జీవనశైలి, జన్యువులు, పరిసరాల ప్రభావం వల్ల గర్భాశయం, రొమ్ము క్యాన్సర్ ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. మహిళలు క్యాన్సర్‌పై అవగాహన పెంచుకొని పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.జీవన్ కుమార్, డాక్టర్ ఇర్ఫానుల్లా ఖాన్, పరమేశ్వరి పాల్గొన్నారు.

19న విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

జీడిమెట్ల : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఈనెల 19 శనివారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని జరుపుతున్నామని డీఈ నర్సింహారెడ్డి ప త్రికా ప్రకనలో తెలిపారు. ఈ వినియోగదారుల దినోత్సవం ఉదయం 10:30గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహిస్తున్నామని, విద్యుత్ వినియోగదారులు తాము ఎదుర్కొంటున్న విద్యుత్ బిల్లుల హెచ్చుతగ్గులు, కరెంటు మీటర్ తదితర సమస్యలను పరిష్కరించుకోవాలని డీఈ తెలిపారు. ఈ వినియోదారుల దినోత్సవాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్లను సద్వినియోగం చేసుకోవాలి - ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, నవంబరు 17, ప్రభాతవార్త : నిరుద్యోగ యువతీ యువకులు ప్రభుత్వం జారీ చేసే నోటిఫికేషన్‌లకు సిద్దంగా ఉండాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. గురువారం అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయంలో జరుగుతున్న 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని గ్రంథాలయ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్, గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ప్రసన్న రామ్మూర్తి, కార్యదర్శి పి.పద్మజలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠాగోపాల్‌తో పాటు త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి, శంకర్‌నారాయణ, భవానీ, విశాలాక్షి, సూర్యకుమారిలకు గ్రంథాలయం శాశ్వత సభ్యత్వాన్ని అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ముఠాగోపాల్ మాట్లాడుతూ గ్రంథాలయంలో విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలు అందుబాటులోకి తెస్తామని, పోటీపరీక్షలకు కావాలల్సిన రీడర్స్‌కు అనుగుణంగా పుస్తకాలు ఎల్లవేళలా అందుబాటులో ఉంచుతామన్నారు. అయాచితం శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి, ఇష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం గ్రేడ్-1 లైబ్రేరియన్ పద్మజ, చంద్రకళ, సుబ్బలక్ష్మి, మదన్మోహన్, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శాగంటి అయోద్య, కార్యదర్శి బొల్లం మహేందర్, పేర్షనర్స్ ఉద్యోగుల సంఘం అధినేత కొక్కుల దేవేందర్, కృష్ణారెడ్డి, గ్రంథాలయం ఉద్యోగులు అవినాష్‌రావు, సుకేశ్, మస్తాన్ సాహెబ్, వెంకటేశ్వర్‌రెడ్డి, రామ్మోహన్, వెంకటేశ్‌యాదవ్, వరప్రసాద్, నరేందర్, రామారావు, సూర్యప్రకాశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముఠాగోపాల్‌కు గ్రంథాలయ సభ్యత్వాన్ని అందిస్తున్న ప్రసన్న రామ్మూర్తి, అయాచితం శ్రీధర్

వైద్యవిద్య బోధనలో పరిశోధనలను పెంచాలి

నాంపల్లి, నవంబరు 17, ప్రభాతవార్త : దేశంలో తెలుగురాష్ట్రాలు వైద్యరంగానికి హబ్‌గా మారాయని, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యరంగానికి అందిస్తున్న ప్రోత్సాహాలు అద్భుతంగా ఉన్నాయని, అయితే వైద్యవిద్య బోధనలో విలువలను పెంపొందించాలని, పరిశోధనల సంఖ్యను పెంచాలని జాతీయ స్థాయిలో వైద్యవిద్య కోర్సుల నిర్వహణ చేపడుతున్న కేంద్రప్రభుత్వ సంస్థ నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎన్.బి.ఇ అధ్యక్షుడు డా. అభిజిత్ శేఠ్ పి లుపునిచ్చారు. కొవిడ్ కష్టకాలంలో వైద్యవిద్యార్థులు ఎంతగానో జీవితాలను ఫణ్ణంగా పెట్టి ధైర్యంతో పనిచేసి అనేక వేలమంది ప్రాణాలను కాపాడారని అభినందిస్తూ వారి నిస్వార్థ అద్భుత సేవలను కొనియాడారు. ఎస్‌బిఇ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. మిను మాట్లాడుతూ దేశంలోనున్న ఆస్పత్రులలో వైద్యవిద్యార్థుల సంఖ్యను పెంచామని, ఇది కేంద్రప్రభుత్వం వైద్యరంగానికిచ్చిన గొప్ప అవకాశమని, ఎపిడమిక్ సమయాల్లో వైద్యుల కొరత లేకుండా చూడాలన్నదే తమ సంకల్పమని అన్నారు. సంస్థ ఉపాధ్యక్షుడు మల్లికార్జున్ మాట్లాడుతూ ఎన్‌బిఇ క్రమశిక్షణ గల సంస్థ అని, సరైన మార్గదర్శకాలు పాటించి విద్యార్థులకు సౌకర్యాలను అందిస్తే వంద పడకల ఆస్పత్రులు ఎన్‌బిఇ సీట్లను సులువుగా పొందవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి డా. అభిజిత్, విశిష్ట అతిథులు ఎఎన్‌బిఎఇ అసోపియేషన్ అధ్యక్షుడు డా. బాలరాజ్, మాజీ అధ్యక్షుడు డా. లింగయ్య, ప్రముఖ డాక్టర్లు సురేష్‌కుమార్, కుబుచంద్, హరికుమార్ తదితరులతో కలిసి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యవిద్యనంది స్తున్న

సాహిత్యం సంస్కృతి సమాజాన్ని ప్రభావితం చేస్తాయి - మాజీ ఎమ్మెల్సీ ఎస్.రామచంద్రరావు

నాంపల్లి, నవంబరు 17, ప్రభాతవార్త : సమాజాన్ని సాహిత్యం, సంస్కృతి ఎంతగానో ప్రభావితం చేస్తాయని తెలంగాణ శాసనమండలి పూర్వసభ్యుడు ఎస్.రామచంద్రరావు స్పష్టం చేస్తూ తన మాతృమూర్తి నారపరాజు రాఘవసీత స్మృత్యర్థం ఏర్పాటు చేసిన ఈ పురస్కారాన్ని తెలంగాణ సారస్వత పరిషత్తు అర్హులైన వారికి, ముఖ్యంగా పురాణేతిహాసాలు, భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక రచనలు చేసిన వారిని అందజేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో గురువారం ఉదయం జరిగిన కార్యక్రమంలో పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన బాబు దేవీదాస్‌రావు 90 గ్రంథాలు వెలువరించారని, తెలుగు పండితుడుగా విశేష సేవలు అందించారని, ఆయన రచనల్లో అనేక శతకాలు, కావ్య ప్రబంధాలు, వేద విజ్ఞాన గ్రంథాలు, జీవిత చరిత్రలున్నాయని తెలిపి ఆయన్ను జ్ఞాపిక, 5వేల రూపాయల నగదు, శాలువాతో ఘనంగా సత్కరించి శ్రీమతి నారపరాజు రాఘవసీత సాహితీ పురస్కారాన్ని ప్రదానం చేశారు. అనంతరం పురస్కార స్వీకర్త దేవీదాస్ ప్రసంగిస్తూ సారస్వత పరిషత్తులో 1974లో బిఓఎల్‌తోపాటు తెలుగు పండిట్ శిక్షణ పొందానని, ఆనాటి అగ్రశ్రేణి కవిపండితులు తమకు పాఠాలు బోధించి సాహిత్యంపై అభిరుచి కల్పించారని, ముఖ్యంగా డా. దేవులపల్లి రామానుజరావు, పుట్టపర్తి నారాయణాచార్యులు, శ్రీశ్రీ, దాశరథి, సినారె, శేషేంద్ర, దివాకర్ల వెంకటావధాని వంటి సాహితీమూర్తుల పాఠాలు, ప్రసంగాలు వినే అదృష్టం కలిగిందని, అదొక స్వర్ణయుగమని సంబోధించారు. కార్యక్రమానికి పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య స్వాగతం పలుకగా, కోశాధికారి మంత్రి రామారావు వందన సమర్పణతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

పురస్కారంతో సత్కరిస్తున్న రామచంద్రరావు

దేశంలో ఎక్కడ లేని విధంగా దళిత బందు అమలు

యూసుఫ్‌గూడ, నవంబర్ 17, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడ లేని విధంగా దళిత బందు పథకాన్ని ప్రవేశపెట్టి దళితుల జీవి తాల్లో వెలుగును నింపారని తెలంగాణ రాష్ట్ర సమి తి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జూబ్లిహిల్స్ శాస న సభ్యులు మాగంటిగోపినాథ్ అన్నారు. ఎర్రగడ్డ లో రెండో విడత దళిత బందు లబ్దిదారులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలోనే ఏరాష్ట్రంలోనే లేవని అన్నారు. జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో కులమ తాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. దళితులు సామాజికంగా ఆర్థికంగా స్థిరపడేవిధంగా ఈపథకాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. తమకు దళిత బందు ద్వారా జీవనోపాదిని అందజేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గం శాసన సభ్య లు మాగంటిగోపినాథ్‌కు లబ్దిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో డివిజన్ టిఆర్ ఎస్ అధ్యక్షులు డి. సంజీవ, కాంటెస్టెడ్ కార్పోరేటర్ పల్లవి యాదవ్, గంటా మల్లేష్, హజీమ్, శ్రీకాం త్, రసూల్, కళ్యాణి, బాలకృష్ణ, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాగంటిగోపినాథ్

బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి - వడ్డేపల్లి రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 17, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలోపేతం చేసేందుకు కర్యకర్తలు కృషి చేయాలని బిజెపి నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గం కూకట్‌పల్లి డివిజన్‌లోని బిసి మోర్చా, ఎస్సీ మోర్చా, ఎస్టీ మోర్చా, బీజేవైఎం, బిజెపి నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ అసెంబ్లీ ఎలక్షన్‌లు సమీపిస్తున్నందువల్ల ప్రతీ కార్యకర్త కష్టపడి 2023లో కూకట్‌పల్లిలో బిజెపి జెండా ఎగరవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్‌రావు, చీదురుపల్లి శ్రీనివాస్‌గౌడ్, మహేష్ చారి, సాయికుమార్, బాలకుమార్, వినయ్ భాస్కర్, శంకర్‌చౌదరి, సాయికుమార్, దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డేపల్లి రాజేశ్వరరావును శాలువా కప్పి సత్కరిస్తున్న కార్యకర్తలు

కురుమలకు జనాభా ప్రకారం వాటా ఇవ్వాలి - తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘాల జేఏసీ

హైదరాబాద్, నవంబర్ 17, ప్రభాతవార్త : జనాభాదామాషా ప్రకారం కురుమలకు రావాల్సిన హక్కులు, వాటాలను ప్రభుత్వం కేటాయించాలని ఎమ్మెల్యే, ఎంపి పదవుల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ కురుమ సంఘాల జేఏసీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో జేఏసి అధ్యక్షులు ముత్త సంపత్ కురుమ, కొశిక శ్రీనివాస్‌రావు కురుమ ,కడారి నరేంద్ర, బెళ్లు మాధవి, శంకరోళ్ల రవి, కంచు ప్రభాకర్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భగా వారు మాట్లాడుతూ కురుమలకు ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేయాలని, అత్యంత ఆదాయం వస్తున్న గొర్రెలు మేకలకు ప్రత్యేక చట్టం, మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలన్నారు. అలాగే కురుమ బంధు ప్రవేశపెట్టాలని ,ట్యాంక్‌బండ్‌పై దొడ్డి కొమరయ్య విగ్రహం ప్రతిష్టించి ఆయన జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలన్నారు. అంతేకాకుండా పెంపకం వృత్తిదారులకు ప్రమాద భీమా, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. తోళ్ల పరిశ్రమలు, ఉన్ని పరిశ్రమలు పున: ప్రారంభించిన వాటికి తగిన నిధులు మంజూరు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడున్న శ్రీనివాస్‌రావు కురుమ, సంపత్‌కురుమ

తెలంగాణ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా భరత్‌కుమార్ నియామకం

ధర్నాచౌక్ : తెలంగాణ ఉద్యమకారుడు, న్యాయవాది అయిన భరత్‌కుమార్‌కు తెలంగాణ డైరీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్‌గా నియమించటం అభినందనీయమని టీఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులు కొనియాడారు. గురువారం భరత్‌కుమార్‌ను కలసి వారు శుభాకాంక్షలు తెలియచేశారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న భరత్‌కుమార్‌ను పదవి రావటం తోటి న్యాయవాదులుగా ఎంతో సంతోషిస్తున్నామని, భరత్‌కుమార్‌ను గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ నాయకులు పులిగారి గోవర్ధన్‌రెడ్డి, కొంతం గోవర్ధన్‌రెడ్డి, వొద్యారపు రవికుమార్, సుంకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న మోడల్స్

మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి భర్త ఫంక్షన్‌హాల్స్‌పై జీఎస్టీ అధికారుల సోదాలు

నిజాంపేట్, నవంబర్ 17, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కా ర్పొరేషన్ మేయర్ కొల న్ నీలాగోపాల్‌రె డ్డి భర్త కొలన్ గోపాల్ రెడ్డికి సంబందించిన కన్వెన్షన్ సెంటర్లపై గురువారం జీఎస్టీ అధికారులు సో దాలు నిర్వహించారు. గత కొన్ని సంవత్సరా లుగా కొలన్ రాఘవరె డ్డి, కొలన్ గోపాల్‌రెడ్డి ఫంక్షన్‌హాల్స్‌కు సంబందించిన జీఎస్టీ ఎగవేస్తున్నా డనే పక్కా సమాచారంతో జీఎస్టీ అధికారులు ఉదయం 11గంటల నుంచి సోదాలు జరిపారు. ఈ సోదాలలో ఫంక్షన్ హాళ్ళకు సంబందించిన రికార్డులను తనిఖీలు చేయడంతో పాటు ఎవైనా అవకతవకలకు పాల్పడ్డా రా అనే కోణంలో సోదాలు జరుగుతున్నాయనే ఊహాగానాలు వినవస్తున్నా యి. అయితే ఎన్ని సంవత్సరాల నుంచి ఎగవేస్తున్నాడు, ఇప్పుడు పెనా ల్టీతో సహ జీఎస్టీ ఎంత కట్టాలనే విషయం తెలియాల్సి ఉంది.

రోడ్లను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి - కొంతం దీపిక

కంటోన్మెంట్, నవంబర్ 17, ప్రభాతవార్త : మోండా డివిజన్ రెజిమెంటల్ బజార్‌లోనిగోపాలపురం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిసర ప్రాంతాల్లో అధ్వాన్నంగా ఉన్న రోడ్లను గురువారం మోండా డివిజన్ కారో ప్పరేటర్ కొంతం దీపిక రోడ్లకు మరమ్మత్తు చేయించారు. అదే విధంగా అదే ప్రాంతంలో పెరుకుపోయిన చెత్తా చెదారంతో ఈగలు,దోమలు వృద్ధి చెంది చుట్టుప్రక్కల వారు రోగాల బారిన పడుతున్నారన్న ఫిర్యాదులతో శానిటేషన్ విభాగం సిబ్బం దితో పెరుకుపోయిన చెత్తా, చెదారాన్ని తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

మరమ్మత్తు చేయిస్తున్న కొంతం దీపిక తదితరులు

విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి

అఫ్జల్‌గంజ్, నవంబర్ 17, ప్రభాతవార్త : బాల, బాలికలు విద్యతోపాటు క్రీడాపోటీలపై దృష్టి సారించే విధంగా తల్లిదండ్రులతోపాటు ఉపాధ్యాయులు కృషి చేయాలని గడ్డంగంగాధర్ ఫౌండేషన్ చైర్మన్, టిఆర్ఎస్ నాయకులు గడ్డంశ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. రహీంపురాలోని ఎస్.ఎస్.కె సమాజ్ ఆధ్వర్యంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్.ఎస్.కె సమాజ్ వ్యాపారరంగాలతోపాటు విద్యకోసం పాటు పడటం సంతోషదాయకమన్నారు. గడ్డంశ్రీనివాస్‌యాదవ్‌ను శాలువకప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.కె సమాజ్ ప్రతినిధులు కాటిగార్ శంకర్‌రావు, హెచ్.కుమార్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్నగడ్డంశ్రీనివాస్‌యాదవ్

టిఎన్‌జిఓ అధ్యక్షులు ముజీబ్‌హుస్సేనీకి సన్మానం

గన్‌ఫౌండ్రి, నవంబర్ 17, ప్రభాతవార్త : హైదరాబాద్ జిల్లా టిఎన్‌జిఓ ఉద్యోగులు తనపై ఉంచిన నమ్మ కాన్ని వమ్ము చేయ కుండా ఉద్యోగుల సంక్షేమ కో సం ఎల్లా వేళ్ల కృషి చేస్తానని తెలంగాణ నాన్ గజిటెడ్ ఉద్యోగుల హైదరా బాద్ జిల్లా అధ్యక్షులు డా క్టర్ ఎస్.ఎం.ముజీ బ్‌హుస్సేనీ అన్నారు. గురువా రం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ ఆద్వర్యంలో ఎస్.ఎం. ముజీబ్‌హుస్సేనీ, కార్యదర్శి విక్రమ్‌కుమార్‌ను, కార్వానిర్వాహక అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్‌లను శాలువ కప్పి సన్మానించారు.

నటుడు కాంతారావు కుటుంబాన్ని ఆదుకున్న ఘనత కెసిఆర్‌దే - వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

చిక్కడపల్లి, నవంబరు 17, ప్రభాతవార్త : తెలుగు చలనచిత్రరంగంలో ఎన్‌టిఆర్, ఏఎన్‌ఆర్ రెండు కళ్ళమధ్యలో సింధూరంలా వెలుగొందిన టిఎల్.కాంతారావు తెలంగాణ ప్రాంతం వారు కాకుంటే ఎన్నో రేట్లు ఉన్న తస్థానంలో ఉండేవారేమో అన్నది తన అభిప్రాయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ప్రముఖ నటీనటులు, నటప్రపూర్ణ టిఎల్.కాంతారావు శతజయంతి మహోత్సవాలు నిర్వాహక సంస్థ స్థాపక కార్యదర్శి మద్దాళి రఘురామ్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడారు. అప్పట్లో ఆ ప్రభుత్వాలు కూడా కాంతారావు పట్ల శ్రద్ధ చూపించి ఉండలేదని విషయం కూడా స్పష్టమవుతోందని అన్నారు. ఈ విషయాన్ని గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కాంతారావును ఆర్థికంగా తోడ్పాటును అందించాలనే సంకల్పంతో ప్రతి నెల రూ.10వేలు పెన్షన్ రూపంలో నేటికి అందించే కార్యక్రమాన్ని కొనసాగుతోందని అన్నారు. వారి కుటుంబ పరిస్థితి చూస్తుంటే ఎంతో ఆవేదన కలుగుతోందని, కాంతారావు కుటుంబ పరిస్థితి తనకు బాధ కలిగిస్తోందని, ఆ కుటుంబానికి చేయూనందించే కార్యక్రమం చేపడితే తనవంతుగా తన వేతనం నుంచి రూ.లక్ష అందిస్తానని ప్రకటించారు. డాక్టర్ కె.వి.రమణాచారి మాట్లాడుతూ ప్రభుత్వాలకు మహనీయులకు సంబంధించి అంశాలు చెవికెక్కినట్లు కనిపించడం లేదని, వారందరిని గుర్తించాలని అన్నారు. టిఎల్.కాంతారావు విషయాన్ని ప్రస్తావిస్తూ ప్రభుత్వాలు చేసే కార్యక్రమాలను సాంస్కృతిక సంస్థలు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం మాట్లాడుతూ నారద పాత్రకు జీవం పోసిన వ్యక్తి టిఎల్.కాంతారావు అని అన్నారు. ప్రముఖ రచయిత్రి డాక్టర్ కె.వి.కృష్ణకుమారి, సినీ విజ్ఞాన విశారద ఎస్‌వి.రామారావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోభాగంగా టిఎల్.కాంతారావు సినీ సంగీత విభావరిలో గాయనీ గాయకులు బాలకామేశ్వరరావు, వైఎస్.రామకృష్ణ, త్రినాథరావు, మధుబాపుశాస్త్రి, సురేఖామూర్తి, గంటి శైలజ, ఎస్.నీరజ తదితరులు అద్భుతంగా గానం చేశారు. వ్యాఖ్యాతగా రజనీ వ్యవహరించారు.

సినీనటులు టిఎల్.కాంతారావు కుటుంబ సభ్యులను సత్కరిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి, చిత్రంలో ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణచారి

కాంట్రాక్ట్ కార్మికుల అవస్థలు తీరేదెన్నడో..?

నిజాంపేట్, నవంబర్ 17, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ శానిటేషన్ కార్మికులు గత 3నెలల నుంచి జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్పొరేషన్ పరిధిలో 5నెలల క్రితం 70మంది శానిటేషన్ కార్మికులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిలో చేర్చుకుంది. అయితే కార్మికులు పని చేస్తున్నప్పటికి వారికి సరైన సమయంలో జీతాలు రావడంలేదని, రెండు నెలలకు ఒకసారి జీతం ఇచ్చారని ఆవేదన చెందుతున్నారు. కానీ ప్రస్తుతం మూడు నెలల నుంచి జీతం ఇవ్వడంలేదని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదనే భాదను వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద పండుగైన దసరా పండుగ సమయంలో ప్రభుత్వ ఉద్యోగులందరికి జీతాలతో పాటు బోనస్‌లు ఇచ్చారని, తమకుకనీసం జీతాలు ఇవ్వలేదని, అందరు పండుగలను ఆనందంతో జరుపుకుంటే తాము మాత్రం బాధతో పండుగను చేసుకోలేకపోయామని కాంట్రాక్ట్ కార్మికులు ఎంతో ఆవేదన చెందారు. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు స్పందించి తమకు 3నెలల జీతం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని శానిటేషన్ కాంట్రాక్ట్ కార్మికులు కోరుతున్నారు.

21న జరిగే ముదిరాజ్ మహాసభను జయప్రదం చేయాలి

సమావేశంలో అభివాదం చేస్తున్న శ్రీనివాస్, జగన్, తదితరులు

హైదరాబాద్, నవంబర్ 17, ప్రభాతవార్త : ప్రపంచ మత్స్యకారుల దినోత్సవంను తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈనెల 21న ఘనంగా నిర్వహించనున్నట్లు తెలంగాణ ముదిరాజ్ మహాసభ యూత్ అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 8ఏళ్ల క్రితం ఎమ్మెల్సీ బండాప్రకాశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆర్పాటైన ముదిరాజ్ మహాసభ 9వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా రాష్ట్రంలోని 33జిల్లాల్లో అన్ని గ్రామాల్లో ముదిరాజ్ మహాసభ జెండాలను ఎగురవేస్తామన్నారు. అలాగే 21న సాయంత్రం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో వివిధ రంగాల్లో రాణిస్తున్న ముదిరాజ్ బిడ్డలను సత్కరించనున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి మంత్రులు కెటిఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్‌అలీలను ముఖ్యఅతిథులుగా ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో యూత్ అధ్యక్షులు అల్లుడు జగన్, బొక్క శ్రీనివాస్, పాల్గొన్నారు.

డిసెంబర్ 3న 'టిబిఎఫ్ ఎక్స్‌పో'

హైదరాబాద్, నవంబర్ 17, ప్రభాతవార్త : తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ (టిబిఎఫ్) ఆధ్వర్యంలో వచ్చేనెల 3,4, తేదీల్లో సరూర్‌నగర్ ఇండోర్‌స్టేడియంలో ఎక్స్‌పో నిర్వహించనున్నట్లు ప్రెసిడెంట్ సి.ప్రభాకర్‌రావు, కార్యదర్శి టి.నర్సింహ్మారావు తెలిపారు. ఈమేరకు గురువారం నగరంలోని ఓహోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చేతుల మీదుగా ఎక్స్‌పో బ్రోచర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని ప్రముఖ ఎంఎన్‌సి కంపెనీలన్నీ పెట్టుబడులు పెట్టేందుకు హైదరాబాద్ వైపు చూస్తున్నాయని చెప్పారు. సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలతో దక్షిణాధిలో బెంగళూరు, చెన్నై కంటే హైదరాబాద్‌వైపే పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రమేష్, కన్వీనర్ రవీంద్ర కుమార్, విద్యాసాగర్‌రావు, అడ్వైజర్ వెంకటరెడ్డి, చిన్న రాఘవ తదితరులు పాల్గొన్నారు.

సబితాఇంద్రారెడ్డికి వినతి పత్రం ఇస్తున్న ప్రొఫెసర్లు

సిపిఎస్ అమలు చేయాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వినతి

తార్నాక, నవంబర్ 17, ప్రభాతవార్త : ఓ.యూ సిపియూ పెన్షన్ సాధన కమిటీ ఆద్వర్యంలో గురువారం ఓ.యూ టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగులకు సిపిఎస్ అమలు చేయాలని కోరుతూ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. సిపియూ సమస్యను ముఖ్య మంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేవిదంగా చూస్తానని మంత్రి సబితాఇంద్రారెడ్డి హామి ఇచ్చినట్లు సాధన కమిటీ పేర్కొంది. ఈ కార్యక్రమంలో డా. సిహెచ్ శ్రీనివాస్, ప్రొ. సూర్యదనంజయ్, ప్రొ. మల్లేశం, ప్రొ. సారస్వతమ్మ, డా. రాధా కృష్ణ, ప్రొ. శశికాంత్, డి. సిహెచ్. వెంకటేశ్వర్లు, డా.బి. రవీందర్‌రెడ్డి, డా.జె. వెంకటేశ్వర్లు, మేది శ్రీనివాస్, డా.కె. సాధన తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

జయనగర్ కాలనీలో పూజలో పాల్గొన్న జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్, నవంబర్ 17, ప్రభాతవార్త : ఆలయాల అభివృద్ధిపర్చేందుకు దాతలు ముందుకు రావాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. 1వ వార్డు బోయిన్‌పల్లి న్యూ సిటీ కాలనీకి చెందిన వరప్రసాద్ రావ్, వరలక్ష్మి అనే దంపతులు శివ సాయిరామ్ దేవస్థానంలో కొలువైన సాయిబాబా వెండి సింహాసనంకు 51 వేల రూపాయల విలువ చేసే వెండి సింహాసనంను జంపన చేతుల మీదుగా ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పూర్ణ చందర్, దేవేందర్, శంకర్ రావ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వాల్‌క్ ఫర్ గోమాత ర్యాలీ

బేగంబజార్, నవంబర్ 17, ప్రభాతవార్త : అఖిల భారత గోసేవా ఫౌండేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన "వాల్‌క్ ఫర్ గోమాత" ర్యాలీకి భజరంగ్‌సేనా ప్రతినిధులు, గో ప్రేమికులు, స్వామీలు పెద్ద తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌సేనా తెలంగాణ సోషల్ మీడియా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త, సూర్యశుక్లా తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న భజరంగ్‌సేనా ప్రతినిధులు, స్వామీజీలు

కార్తీక మాసం పవిత్రమైన మాసం

చిక్కడపల్లి : కార్తీక మాసం శివునికి ప్రాధా న్యమైందిగా భావిస్తారని, వైష్ణవులకు కూడా పవిత్ర మాసమేనని వక్తలు పేర్కొన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళాసుబ్బా రావు కళావేదికలో తెలుగు భాషా చైతన్యస మితి అధినేత బడేసాబ్, శ్రీ త్యాగరాయ గానసభ, గోల్కొండ సాహితీ కళా సమితి, లక్ష్యసాధన ఫౌండేషన్, కలం స్నే హం, అక్షర కౌముది సేవా సమితి, ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్, పాలడుగు నాగయ్య కళాపీఠం, ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ 'కార్తీక వైభవం-శివతత్త్వం' అంశంపై కార్యక్రమం జరిగింది.

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, MEENA, R/o.H.No.8-62/3, Maqbool Nagar, Shaheennagar, Hyd, T.S. Changed my Name as HAJERA BEGUM W/o. MOHAMMED IBRAHIM.

(Ro.No.061582)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL No.II AT HYDERABAD
O.A. NO. 135 / 2020

Between:
State Bank of India
Retail Assets Central Processing Centre I,SARC Wing, 3rd floor, Patny Circle,Secunderabad, Rep. by its Chief Manager
..... **Applicant**
Vs
Mr. Kurapati Yadgiri
..... **Defendant**

NOTICE

To
Mr. Kurapati Yadgiri, S/o Kurapati Somaiah, R/o H.No.10-4-A/586/2, Addagutta, East Maredpally,, Secunderabad - 500 026. Working at: Tech Mahindra Ltd. Unit no.12, Plot no. 35 &36, Hi-Tech city, Madhapur,Hyderabad - 500 082.

Take notice that the Applicant has instituted an Application under Section 19 of Recovery of Debts Due to Bank's & Financial Institutions Act, 1993 against you for recovery of **Rs. 32,61,436-00 Ps** together with current and future interest and other relief's. You are hereby directed to appear on **20-01-2023 at 10.30 A.M.** before the Debts Recovery Tribunal No.2 ,Ist floor, Triveni Complex,Abids, Hydera bad in person or through an Advocate duly instructed as to why the relief prayed for should not be granted. Take notice that in case of default the application will be heard and decided in your absence.

(BY ORDER OF D.R.T.)
Smt D. K LAKSHMI KUMARI.,
Advocate
Flat no.201, H.No. 8-90/34/5 & 8-90/35/5, Manikanta Paradise Apart. Dwarakanagar, Phase-II. Boduppal, Hyderabad,Pin Code- 500 092,
Cell No. 99488 68080
Counsel for Applicant.

BEFORE THE MICRO & SMALL ENTERPRISES FACILITATION COUNCIL (MSEFC)RANGA REDDY REGION:: HYDERABAD.
Case no. 1967/MSEFC/2021

Dispute Between
CLAIMANT
M/s. Mittal Packaging, 2nd 202, Perfect Towers, Nallagutta, Ramgopalpet, Secunderabad-500003.
Vs
M/s. Denim Hub (Proprietor-Krishna RaoPatnana), Sy No.33, First Floor, Behind MMR Gardens, Medchal Road, Bowenpally, Hyderabad, Telangana-500011.
RESPONDENT

NOTICE

The above named Claimant had filed Reference and statement of claim against the Respondent for recovery of dues by statutory Arbitration as per MSMED Act of 2006.Respondent failed to comply with previous notices. Hence, this final notice requires Respondent to make his personal appearance before Facilitation Council located at S-34, Second Floor, Integrated District Offices Complex(IDOC), Collectorate, Ranga Reddy District, located in Kongarkalan (V), Ibrahimpatnam (M), Ranga Reddy District, on **26.11.2022 at 3.00 PM.** In case of non compliance, the said claim will be decided on merits

ట్రంక్‌లైన్ ఏర్పాటుతో తూర్పు కాలనీల మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

సమస్యను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

హయత్‌నగర్, నవంబరు 17 ప్రభాతవార్తః మన్సూరాబాద్ డివిజన్‌లోని హయత్‌నగర్ పట్టణ పరిధి తూర్పువిభాగం కాలనీల భూగర్భ డ్రైనేజీ పనులను సాధ్యమైనంత త్వరలో పూర్తిచేసిస సమస్యను పరిష్కరిస్తామని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. సిరిహిల్స్ నుంచి కె.వి.యన్.రెడ్డినగర్ వరకు 43.5 లక్షలతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులు లెవల్స్ సరిపోని విషయంపై లక్ష్మీభవాని కాలనీవాసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. విషయాన్ని సమీప కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా... ఆయన గురువారం సంబంధిత అధికారులను పిలిపించి మరోసారి లెవెలింగ్ చేయించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ క్రమంలో అవసరమైతే ఎస్టిమేట్స్ మరో 10 లక్షల రూపాయలు అదనంగా వచ్చినా సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పనులను చేపట్టి సాధ్యమయినంత త్వరగా పూర్తిచేయాలని సూచించారు. భూగర్భ డ్రైనేజీ ట్రంక్‌లైన్ ఏర్పాటుతో సిరిహిల్స్, పవనగరికాలనీ, లక్ష్మీభవానికాలనీ, ఎల్లారెడ్డికాలనీ, కె.వి.ఎన్.రెడ్డికాలనీతో పాటు బాలాజీనగర్ కాలనీ వాసుల మురుగు సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందన్నారు. కార్యక్రమంలో ఆయా కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సాధన చేద్దాం .. పోలీస్ ఉద్యోగాలు సాధిద్దాం..! క్రీడా మైదానాలకు పోటెత్తిన నిరుద్యోగ యువత

పోలీస్ ఉద్యోగాలకోసం సాధన చేస్తున్న యువతీ, యువకులు

ఉప్పల్, అక్టోబరు 17 ప్రభాతవార్త : తెలంగాణలో పోలీస్ ఉద్యోగాలకోసం నిరుద్యోగ యువతీ, యువకులు పోటాపోటీ పడుతున్నారు. ఇప్పటికే నగరంతోపాటు శివారు ప్రాంతాల్లో క్రీడామైదానాలు యువతీ, యువకులతో రద్దీగా కనిపిస్తున్నాయి. రాత పరీక్ష పూర్తి చేసి ఈవెంట్ పరీక్షలకు యువతీ, యువకులు సిద్ధమవుతున్నారు. ఇదే క్రమంలో నగర శివారులోని ఉప్పల్ పరిసర ప్రాంతాల్లో పలు క్రీడా మైదానాలు, ఖాళీ స్థలాలలో ఉదయం, సాయంత్రం వేళలలో యువతీ, యువకులు సాధనచేస్తూ కనిపిస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 18వేల పోలీస్ ఉద్యోగాలకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో ఎస్ఐలతోపాటు, కానిస్టేబుల్ ఉద్యోగాలున్నాయి. సుమారు 15644 కానిస్టేబుల్ పోస్టులు ఉండగా, 554 మంది ఎస్ఐలు, 383 మంది మెకానిక్, డ్రైవర్లు, ఎక్సైజ్ శాఖలో 614 పోస్టులు తదితర ఉద్యోగాలు ఉన్నాయి. అయితే వీటిని దక్కించుకునేందుకు వేలాది మంది యువకులు ఇప్పటికే పరీక్షలు రాశారు. ఈవెంట్ పరీక్షల కోసం నగరానికివచ్చి కోచింగ్‌సెంటర్లు, ఇతరుల సహాయంతో ఉద్యోగాలకు సిద్ధమవుతున్నారు. దీంతో పలుప్రాంతాల్లో క్రీడా మైదానాలు రద్దీగా ఉంటున్నాయి. ఉప్పల్ స్టేడియంతోపాటు, హెచ్ఎండిఏ లేఅవుట్, రామంతాపూర్ పాలిటెక్నిక్ మైదానం, హబ్సిగూడ వీరరాజిరెడ్డిపార్కు తదితర ప్రాంతాల్లో యువతీ, యువకులు పోటీ పడి సాధన చేస్తున్నారు. దీంతో క్రీడా మైదానాల వద్ద తీవ్ర రద్దీ నెలకొని ఉంటుంది. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఇప్పటికే ప్రతి డివిజన్‌లో ఒక ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయగా, వీటి వద్ద సాధన చేసేందుకు యువతీ, యువకులు పోటీ పడుతున్నారు.

సత్ఫలితాలు ఇస్తున్న ఓపెన్ జిమ్‌లు : గ్రేటర్‌పరిధిలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లు యువతీ,యువకులకు కలిసివస్తున్నాయి. కోచింగ్ సెంటర్లు, జిమ్‌లకు వేల రూపాయలు డబ్బులు ఇచ్చుకోలేని నిరుపేద యువతీ, యువకులు మున్సిపల్ మైదానాలకు తరలివస్తున్నాయి. పలు చోట్ల ఓపెన్ జిమ్ పరికరాలు సరిగ్గా లేకపోవడంతో కొంత ఇబ్బందులు వస్తున్నాయి. రామంతాపూర్ చిన్నచెరువు వద్ద జిమ్ పరికరాలు సరిగ్గాలేక ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. ఉప్పల్ స్టేడియం ఉదయం 5గంటలనుంచి 8గంటలవరకు తీవ్ర రద్దీ నెలకొని ఉంటుంది. యువత రాకతో నిత్యం స్టేడియంలో వాకింగ్ కోసం వచ్చే వృద్ధులు, చిన్నారులకు అవస్థలు తప్పడం లేదు. ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న జిమ్‌లకు అదనంగా మరికొన్ని పరికరాలు ఏర్పాటు చేసిన జిమ్‌లను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మున్సిపల్ స్టేడియంలో మరో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి రఘురాములు విన్నవించారు.

తులసి, ఉసిరి మొక్కల పంపిణీ

మొక్కలు పంపిణీ చేస్తున్న అరుణ రవీందర్‌రెడ్డి

సైదాబాద్, నవంబరు 17 ప్రభాతవార్త: కార్తీక మాసం పురస్కరించుకుని సైదాబాద్ డివిజన్ పరిధిలోని ఎపిఏయు కాలనీ, ఆంధ్రాబ్యాంకు కాలనీలలో కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్‌రెడ్డి తులసి, ఉసిరి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హిందువులకు కార్తీక మాసం చాలా పవిత్రమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి, మంజుల, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ల అభివృద్ధికి కృషి : ఛైర్మన్ అనితానాయక్

కార్యక్రమంలో పాల్గొన్న ఛైర్మన్ అనితానాయక్ తదితరులు

మలక్‌పేట, నవంబర్ 17 ప్రభాతవార్త : హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని అన్ని మార్కెట్లను అభివృద్ధిచేస్తామని నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అనితానాయక్ పేర్కొన్నారు. మలక్‌పేటలో మార్కెట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మార్కెట్లలో మౌలిక సదుపాయాలను కల్పించి ఆధునికరిస్తామన్నారు. మలక్‌పేట మార్కెట్‌లో నెలకొన్న సమస్యలు త్వరలో పరిష్కారమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ కొరుడు భూమేశ్వర్, ఎస్‌జిఎస్ దామోదర్, డైరెక్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చేయాలి : కొత్తపల్లి ఉపేందర్‌రెడ్డి

డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి

నేరేడ్‌మెట్, నవంబర్ 17 ప్రభాతవార్త : మల్కాజిగిరి నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు ఎంతో కృషి చేస్తున్నారని మల్కాజిగిరి సర్కిల్ టిఆర్ఎస్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని నేరేడ్‌మెట్ డివిజన్ ఆర్.కె పురం చెరువు పక్కన జరుగుతున్న డ్రైనేజీ పనులను స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నాణ్యమైన వస్తువులను వినియోగించి పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ సృజన, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు శివ, మహేష్, రాజు, రాజేష్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ రోడ్ల మూసివేతను అడ్డుకోవాలని ఎమ్మెల్యేకు వినతి

ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డికి కంటోన్మెంట్ రోడ్ల విషయంపై మద్దతు ఇవ్వాలని కోరుతున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, అక్టోబరు 17 ప్రభాతవార్త : మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని కంటోన్మెంట్ ప్రాంతంలో మూసివేసిన రోడ్ల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న పలు ఇబ్బందులను సోమవారం మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జీ మర్రి రాజశేఖర్‌రెడ్డి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డికి విన్నవించారు. రోడ్ల మూసివేత వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై కంటోన్మెంట్ బోర్డు దృష్టికి తీసుకుని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు మహేశ్వర్‌రెడ్డి, పాండుయాదవ్, శ్యామ్, నళిని కిరణ్, పెద్దల నరసింహా, బన్నాల ప్రవీణ్, వెంకటేశ్వరరెడ్డి, గరిక సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

హబ్సిగూడలో అభివృద్ధి పనులు పరిశీలన : కార్పొరేటర్ చేతన

సిసి రోడ్డు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ చేతన తదితరులు

ఉప్పల్, అక్టోబరు 17 ప్రభాతవార్త : హబ్సిగూడ డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన పేర్కొన్నారు. ఈ మేరకు డివిజన్ పరిధిలోని స్ట్రీట్‌నెం.1లోని విద్యుత్ సమస్యలు, రవీంద్రనగర్‌లో డ్రైనేజీ సమస్యలను అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం జరిగిన కార్య క్రమంలో ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులు వెంటనే చేపట్టాలని, ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ నాగమణి, ఎఇ సాయికిరణ్, జలమండలి ఎఇ ఆసిఫ్‌అలీ, ఎలక్ట్రికల్ ఎఇ రాంరెడ్డి, హార్టికల్చరల్ నర్సింగ్, బిజెపి నాయకులు సంజయ్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు నోబుల్ డిగ్రీ, పీజీ కళాశాలలో జాబ్ మేళా : ఛైరన్ రాజేశ్వర్‌రెడ్డి

మలక్‌పేట, వంబర్ 17 ప్రభాతవార్త : దిల్‌సుఖ్‌నగర్ నోబుల్ డిగ్రీ, పీజీ కాలేజ్‌ల శుక్రవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు నోబుల్ విద్యా సంస్థల ఛైర్మన్ ఆర్.రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. గురువారం కాలేజ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీగ్రీ పాస్, ఫెయిలైన వారు ఆధార్ కార్డుతోపాటు ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ తీసుకుని రావాలన్నారు. ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటలవరకు జాబ్ మేళా ఉంటుందన్నారు. జాబ్ మేళాలలో 6 బ్యాంకింగ్ రంగ సంస్థలు, 6 మల్టీ నేషనల్ కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు. పూర్తి వివరాలకు 76609000 83/84 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ భాస్కర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత



లబ్దిదారుడికి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

హయత్‌నగర్, నవంబరు 17 ప్రభాతవార్తః పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ 4వ వార్డుకు చెందిన నాగమణి, జితేందర్, అండాలు అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చేరగా నాగమణికి రూ. 60 వేలు, జితేందర్‌కు 34 వేలు, అండాలుకు 29500 రూపాయలు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. వారి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో స్థానిక కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యావతి విజేందర్‌రెడ్డి విషయం తెలిపారు. ఆమె ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి విషయాన్ని వివరించగా ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సదరు మొత్తాని మంజూరు చేయించారు. ఈమేరకు ఇబ్రహీంపట్నంలోని క్యాంపు కార్యాలయంలో బాధితులకు సదరు చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు సిద్ధంకి కృష్ణారెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, సాయిబాబా పాల్గొన్నారు. అదే విధంగా తట్టి అన్నారం గ్రామానికి చెందిన మార్త ధనలక్ష్మికి 44,500 రూపాయలు, నారాయణదాస్ శకుంతల కుమారుడు వెంకటేష్‌కు రూ. 22 వేలు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు కాగా... నాయకులు దేవిడి విజయభాస్కర్‌రెడ్డి, అనంతుల వెంకటేశ్వరరెడ్డి, రావుల గోపాల్‌గౌడ్‌లు చెక్కులను అందించారు.

హబ్సిగూడలో పెట్రోల్ బంక్‌లలో తూనికల,కొలతల శాఖ దాడులు

హబ్సిగూడలో పెట్రోల్ బంక్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న తూనికల, కొలతల శాఖ అధికారులు దృశ్యం.

ఉప్పల్, అక్టోబరు 17 ప్రభాతవార్త : హబ్సిగూడలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో గురువారం తూనికల, కొలతల శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఐదు లీటర్లకు గాను 200 మిల్లి లీటర్లల తక్కువ వస్తుందని అధికారులు గర్తించారు. వెంటనే అధికారులు పెట్రోల్ బంక్‌పై కేసు నమోదు చేసి సీజ్ చేశారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా వినియోగదారులను మోసం చేస్తూ పెట్రోల్ బంక్‌లు నడిపించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. పెట్రోల్ తక్కువ వచ్చి, మీటర్ మాత్రం కరెక్ట్‌గా చూపించే విధంగా చిప్‌లు అమర్చి మోసాలు చేస్తున్నారని అధికారులు పేర్కొంటున్నారు. పెట్రోల్, డీజిల్ మిషన్‌లలో సాఫ్ట్‌వేర్ సహాయంతో మోసం చేస్తున్నారని, దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. పెట్రోల్ బంక్‌ల నిర్వహకులతో అధికారులు కుమ్మకై ఈ తతంగం నడిపిస్తున్నారనే విమర్శలున్నాయి. తూతూమంత్రంగా దాడులు చేయడం, తిరిగి బంక్‌లలో మోసాలు యధావిధిగా జరగడం పరిపాటిగా మారింది.

సహకార రంగం అభివృద్ధిపై సర్వే ఆఫ్ ఇండియాలో సదస్సు

ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియాలో జరిగిన సెమినార్‌లో పాల్గొన్న శ్రీనివాసమూర్తి, నాగేశ్వర్‌రావు, అంజనేయులు తదితరులు

ఉప్పల్, అక్టోబరు 17 ప్రభాతవార్త : అఖిల భారత జాతీయ సహకార వారోత్సవాలను సందర్భంగా ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియాలో రాష్ట్ర సహకార యూనియన్ ఆదేశాల మేరకు సహకార రంగం అభివృద్ధి, భవిష్యత్ అనే అంశంపై సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాసమూర్తి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ నాగేశ్వర్‌రావు, అంజనేయులు, సర్వే ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ సొసైటీ అధ్యక్షుడు జి.రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ స్వాతంత్రం అనంతరం దేశంలో సహకార రంగం ఏర్పడ నేపథ్యాన్ని కాలనుగుణంగా సాధించిన విజయాలను తెలియజేశారు. సహకారం రంగం బలోపేతం అయ్యేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. సహకారం రంగంలో మరింత పురోగతి సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా జెండా అవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సాయి ఆలయంలో కార్పొరేటర్ లచ్చిరెడ్డి ప్రత్యేక పూజలు

కార్పొరేటర్ లచ్చిరెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

వనస్థలిపురం, నవంబర్ 17 ప్రభాతవార్త : బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ బాలాజీనగర్ శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ వార్షికోత్సవం సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, సాయిబాబా దివ్య ఆశీస్సులను పొందారు. తర్వాత అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి ముదుపు సందీప్‌రెడ్డి, బాలాజీ నగర్ అధ్యక్షులు లచ్చి రెడ్డి, బిక్షపతి, డివిజన్ బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు సంతోష్‌రెడ్డి, నాయకులు రవిశంకర్, పెరుమాల్‌రెడ్డి, సబ్యులు రాజేంద్రప్రసాద్, సుబ్రహ్మణ్యం, అరవింద్, కృష్ణ, రామలింగ, కరుణాకర్‌రెడ్డి, సూరిశెట్టి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

రూ.70లక్షలతో హబ్సిగూడలో అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే బేతి

హబ్సిగూడ డివిజన్‌లో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్ కక్కిరేణి చేతన తదితరులు

ఉప్పల్, అక్టోబరు 17 ప్రభాతవార్త : ఉప్పల్ సర్కిల్ హబ్సిగూడ డివిజన్ పరిధిలో రూ.70.5లక్షల వ్యయంతో చేపడుతున్న పలుఅభివృద్ధి పనులను గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ కక్కిరేణి చేతన ప్రారంభించారు. డివిజన్ పరిధిలోని గణేష్‌నగర్‌లో రూ.38లక్షలతో పుట్‌పాత్, రోడ్డు విస్తరణ, గ్రీన్‌హిల్స్ కాలనీలో రూ.22.5లక్షల వ్యయంతో గ్రీన్ బెల్ట్ ప్రొటెక్షన్‌లో భాగంగా పెన్సింగ్ పనులను ప్రారంభించి పలు ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం వారు మాట్లాడుతూ హబ్సిగూడ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. డివిజన్ సమగ్రాభివృద్ధికి తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గణేష్‌నగర్ పుట్‌పాత్ విస్తరణపై స్థానికులతో పలు అంశాలు చర్చించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ ఎల్.నాగేందర్, డిఇ నాగమణి, ఎఇ సాయికుమార్, టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు డా.బి.వి.చారి, కార్యదర్శి సోమిరెడ్డి, ఎం.డి. ముస్తాక్, జెసిబి రాజు, టిఆర్ఎస్ నాయకులు గరిక సుధాకర్, శ్రీధర్, కాలనీ సంఘం నేతలు దిలీప్, రాధాకృష్ణ, అశోక్‌రావు, జాలి వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రమేష్, గాది నాగరాజు, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌బినగర్‌లో బిజెపి మరింత బలోపేతం : ప్రశాంత్‌ముదిరాజ్

రవీందర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న ప్రశాంత్ ముదిరాజ్

ఎల్.బి.నగర్, నవంబర్ 17 ప్రభాతవార్త: ఎల్బీనగర్ నియోజకవర్గంలో బిజెపి మరింత బలోపేతం అవుతుందని ఎల్బీనగర్ నియోజకవర్గం బిజెపి ఓబీసీ మోర్చా కన్వీనర్ పొల్కం ప్రశాంత్ ముదిరాజ్ పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం కన్వీనర్ గా నియామకమైన కొత్త రవీందర్‌గౌడ్‌ని గురువారం పోల్కం ప్రశాంత్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో ఎల్బీనగర్లో కాషాయ జెండా ఎగరవేసి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దశరథ, ఓబీసీ మోర్చా ఐటీ సెల్ కోఆర్డినేటర్ కాటా సురేష్ కిరణ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కోకన్వీనర్ భాగ్యనగర్ లడ్డు, రంగారెడ్డి జిల్లా అర్బన్ ట్రీట్ సెల్ కన్వీనర్ భగీరథ పాల్గొన్నారు.

డివిజన్ సమస్యల పరిష్కారానికి చర్యలు : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

మలక్‌పేట, వంబర్ 17 ప్రభాతవార్త : మూసారాంబాగ్ డివిజన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నార. డివిజన్‌లోని సలీంనగర్, తేజ్‌నగర్ పార్కు, హిల్‌వ్యూ పార్కు తదితర ప్రాంతాల్లో ఆమె పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు పేర్కొన్న సమస్యలను సంబంధిత అధికారులదృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో వారి సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎ శ్రీను, నర్సింగ్, నాయకులు సందడి సురేందర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, యాదగిరి, సురేందర్, బొక్క మధుసూదన్‌రెడ్డి, కొప్పుల దినేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : సిపిఎం నాయకులు

ఆర్డీవోకు వినతి పత్రం అందజేసిన సిపిఎం నాయకులు

తుర్కయాంజాల్, నవంబర్ 17 ప్రభాతవార్త : అబ్దుల్లాపూర్మెట్ మండలకేంద్రంలో సర్వేనెంబర్ 283 ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తుండగా ఈనెల 13వ తేదీన రెవెన్యూ అధికారులు పోలీసు బలగాలతో గుడిసెలు తీసివేసి మహిళలు అని కూడా చూడకుండా లాఠీ ఛార్జ్ చేసి అరెస్టులు చేయడానికి నిరసనగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపట్నం ఆర్డిఓ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసి, ఆర్డీవో వెంకటాచారికి వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా సిపిఎం కార్యవర్గ సబ్యులు యాదయ్య, మండల కార్యదర్శి ఏర్పుల నరసింహులు హాజరై మాట్లాడుతూ గతంలో ఇందిరమ్మ ఇండ్ల కింద పట్టా సర్టిఫికెట్ ఇచ్చిన వారందరికీ, అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇవ్వకపోతే ఎన్ని కేసులు పెట్టినా గుడిసెలు వేస్తూనే ఉంటామని అన్నారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ, డబల్ బెడ్ రూమ్ కాకుండా, గతంలో పట్టాలు ఉన్నవాళ్ళకి ఇండ్ల స్థలాలు ఇచ్చే ఆలోచనఉందని మీరు అధైర్య పడకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో, సిపిఎం నాయకులు గుండె శివ, చిర్ర శివకుమార్, కిరణ్ ప్రణయ్, అనిత, జీవిత, రమాదేవి, మైసమ్మ, లలిత, భాగ్యలక్ష్మి, సంధ్య, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాతబస్తీలో మెట్రో రైలు నిర్మాణ పనులు చేపట్టాలి: సురేందర్‌రెడ్డి

మెట్రో రైలు ఎండికి వినతిపత్రం అందజేస్తున్న సురేందర్‌రెడ్డి

సైదాబాద్, నవంబరు 17 ప్రభాతవార్త: పాతబస్తీలో మెట్రో రైలు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాతబస్తీలో మెట్రో నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి కార్పొరేటర్లు, నాయకులు గురువారం మెట్రోరైలు ఎండి ఎన్.వి.ఎస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాతబస్తీలో మెట్రో రైలు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అన్ని అనుమతులు ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించకుండా కావాలని జాప్యం చేస్తూ పాతబస్తీలో అభివృద్ధిని అడ్డుకుంటుందని ఆయన విమర్శించారు. పాతబస్తీ అభివృద్ధి చెందితే ఎంఐఎం ప్రాబల్యం తగ్గిపోతుందనే టిఆర్ఎస్ ప్రభుత్వం పాతబస్తీలో మెట్రోరైలును అడ్డుకుంటుందని ఆయన ఆరోపించారు. భాగ్యనగర్‌జిల్లా బిజెపి కార్యకర్తల సమావేశంలో పాత బస్తీకి మెట్రోరైలు తేవాలని ఏకగ్రీవంగా తీర్మాణం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జంగం శ్వేత, భాగ్యలక్ష్మి, నాయకులు ఓబిసి మెర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆలె భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్‌రెడ్డి, చిరంజీవి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి : బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి

డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న రాఘవేందర్‌రెడ్డి

సరూర్‌నగర్, నవంబర్ 17 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 26వ డివిజన్‌లో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని మహేశ్వరం నియోజకవర్గ యువజ